ఆదివారం
ప్రజాశక్తి
మే 8, 2005

ప్రకృతి మనమాట వింటుందా!?

హ్యాపీ బర్త్‌డే

8.5.2005 నుంచి 14.5.2005 వరకు



మోని
1సం॥, 6.5.2004
శోభారాణి-కామరాజు
హిందుస్థాన్ జింక్ -విశాఖపట్నం.

ఎ.వి. రాకేష్ ప్రేమ్ కుమార్
1సం॥, 3.5.2004
పాతబడి వీధి, నెల్లూరు జిల్లా.

బసవ భాను వినయ్
3 సం॥, 2.5.2002
అరుణ- బి.వి. శ్రీనివాసరావు
గుడివాడ, కృష్ణా జిల్లా



చీదళ్ల విశ్వసాయి
1సం॥ 9.5.2004
లక్ష్మి- నరేందర్
మిర్యాలగూడ-నల్గొండ జిల్లా.

సాయి హర్షిత
2సం॥ 8.5.2002
శ్రీలక్ష్మి-శ్రీనివాస రావు
ఖమ్మం జిల్లా.



షేక్ హీనా కౌసర్
6సం॥ 8.5.1999
షేక్ బషీరా- షేక్ మస్తాన్ షరీఫ్
మొగళ్ళూరు-ప్రకాశం జిల్లా.

సౌజన్య
6సం॥, 5.5.2000
కె. మణెమ్మ- కె.రాములు
దేవరకద్ర-మహబూబ్‌నగర్

ఎం. విజయకాంత్
2సం॥ 9.5.2003
ఉషా-రాములు
లింగాల-మహబూబ్‌నగర్ జిల్లా.

వి. ప్రదీప్ చంద్
2సం॥ 4.5.2001
శాంతి-నాగేశ్వరరావు
బాలాజీపేట-రాజమండ్రి

ఆర్. అనూష
1సం॥ 10.5.2004
భాగ్యలక్ష్మి-కుమార్
గజ్వేల్, మెదక్ జిల్లా.

గుండాల సాయికీర్తన
1సం॥ 5.5.2003
సుగుణ-యాదగిరి
అప్పాజిపేట, నల్గొండ జిల్లా.



గుత్తి నాగసాయి కిరణ్
2సం॥ 2.5.2003
శాంతిమహాలక్ష్మి-రమేష్‌బాబు
జూలూరుపాడు-ఖమ్మం

జి. గణేష్
7సం॥ 7.5.1998
జి.లక్ష్మి-జి.నరసింహా
బోరబండ-హైదరాబాద్

మోక్షిత్
1 సం॥
రాధామోహన్
ఎం.ఎన్.ఎన్ మోహన్‌రావు
గుంటూరు జిల్లా.



పిల్లి ప్రకాష్ సుందరం
7సం॥ 10.5.2003
మేరీ సుందరి-పిల్లి రాజశేఖర్ బాబు
తెనాలి-గుంటూరు జిల్లా.

ఆర్తి
5సం॥ 11.5.2003
లత-రాములు
కవాడిగూడ-హైదరాబాద్.



రీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



కవర్‌స్టోరీ

ఏప్రిల్ 24 ఆదివారం అనుబంధం కవర్‌స్టోరీ హైలైట్. నవరత్నాల వారసత్వం ప్రకాశ్ కరత్ కవర్‌స్టోరీ బాగుంది. ఓ విశిష్ట వ్యక్తిగా ప్రకాశ్ కరత్ గురించి ఆసక్తిగా చదవేలా చక్కగా వివరించారు. ఇటువంటి సందేశాత్మక, వ్యాసం, కథలు, వ్యాసాలు, కవర్‌స్టోరీ, రుచి, న్యాయసలహాలు, ప్రజాశక్తి పత్రికలో రావటం చాలా అభినందనీయం.

కలకొండ ప్రభాకర్
చిమిర్యాల, నల్గొండ.

కవర్‌స్టోరీ "నవరత్నాల వారసత్వం ప్రకాశ్‌కరత్" లెనిన్-స్టాలిన్ ఫోటోల మధ్య ముఖచిత్రంగా వుండటమే ఈ సంచికకు హైలైట్. ఉద్యమాన్ని సరైన దారిలో పెట్టి కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)గా 1964లో పునర్ నిర్మాణంచేసి, కార్యకర్తల నీరాజనాలందుకున్న నాయకులు సుందరయ్య, బసవపున్నయ్య, బిటి. రణదివే, ఏకె. గోపాలన్ మొదలగు మహామహాయోధులు నవరత్నాలు వారి స్ఫూర్తితో ఎన్నికయిన ప్రకాష్‌కరత్ ప్రధాన కార్యదర్శిగా జీవిత విశేషాలతో బాటు, వివిధ ప్రముఖ పత్రికల సంపాదకీయాలన్నింటినీ సమగ్రంగా అందించింది. ప్రజాశక్తి ఆదివారం అనుబంధంవారికీ, వ్యాసకర్తకు కృతజ్ఞతలు.

సిరిపురపు రామకోటేశ్వరరావు,
ఎనికేపాడు.

మేము ప్రతి ఆదివారం ప్రజాశక్తి ఆదివారం అనుబంధం శ్రద్ధగా చదువుచున్నాము. 24వ తేదీ ప్రజాశక్తి అదివారం అనుబంధంలో ఇంటిసంగతులు శీర్షికలో వచ్చిన "ముహూర్తాలు-ములక్కాడలు" అనే లేఖా రచన మా ఇంటిల్లిపాది చదివి ఆనందించినాము. ముఖ్యంగా సెల్‌ఫోన్‌ల యుగమైన ఈ రోజులలో ఉత్తరాలు పూర్వపు రోజులలో మనకు కలిగించిన ఆనందం మరియు ప్రాముఖ్యత తెలియజేయటం చాలా బాగుంది.

ఆకెళ్ళ వరలక్ష్మి,
కొత్తగూడెం.

జీవన శైలి

"మీటింగ్స్-ఈటింగ్స్" చాలా బాగుంది. మీటింగ్స్ కేవలం ఈటింగ్స్ కోసమే అన్నది వాస్తవం. దంత సంరక్షణ క్విజ్ బాగుంది. తరువాత చుక్కారామయ్య జ్ఞాపకాలు సమీక్ష చాలా చక్కగా రాశారు. ఆ పుస్తకాన్ని తెప్పించుకుంటున్నాను. ఉపాధ్యాయులకు సంబంధించిన విషయాలు చక్కగా రాశారు. కమనీయ దృశ్యకావ్య ఖండంలా బాగుంది. పాఠశాలల్లో విద్యార్థులు చదివితే బాగుంటుంది. ప్రకాశ్‌కరత్ గురించి కవర్‌స్టోరీ బాగా రాశారు.

పి.విలియం కేరి,
ఎం.ఆర్.పి. పాడేరు.

సంచిక బాగుంటుంది

ఆదివారం అనుబంధం చాలా బాగుంది. అనుబంధం అన్ని విషయాలలో విజ్ఞానం పెంచుతోంది. కవితలు బాగున్నాయి. ఇంకా సాహిత్యం గురించి పరిచయాలు చేయండి. మంచి వ్యక్తుల గురించి వివరించండి. విజ్ఞానం కోసం ప్రతి ఆదివారం చదువు కొనుటకు అనుకూలంగా ఉంది. అయితే గొప్ప గొప్ప రచయితలు పరిచయం కార్యక్రమాలు ప్రారంభించండి. కవితలు మనస్సు మెచ్చుకొనే విధంగా ఉన్నవి.

ఎల్.జీవన్,
వరంగల్.

17వ తేదీ సంచిక జీవన శైలిలో మొబైల్ ఫోన్‌ల గురించి, అవి వాడకపోతే ఇమేజ్ పోతుందని, డబ్బుతో సంబంధం లేదు ప్రెస్టేజ్ ముఖ్యమని, అది లేకపోతే ఏదో పోగొట్టుకున్నట్టుగా ఉంటారని చాలా బాగా వివరించారు. రియల్‌స్టోరీలో కష్టపడి కృషి పట్టుదలతో చదువుకున్న విజయ్ గురించి యువత వ్యసనాల బారిన పడిపోయి తల్లితండ్రులు కష్టసుఖాలు తెలుసుకోకుండా, సమాజానికి చీడపురుగుగా మారక ఈ సమాజంలో కూడా విజయ్‌లాంటి మణిపూసలు ఉంటారని తెలుసుకోగలిగాము. బాలల కథలు కూడా చాలా బాగుంటున్నాయి. న్యాయ సలహాలు, వంటల పేజీ కూడా బాగుంది.

ఎం. లలితం,
కంచరాం, శ్రీకాకుళంజిల్లా

ఇంతి సంగతులు

17వ తేదీ ఆదివారం ప్రజాశక్తిలోని కార్టూన్ కదంబం బాగుంది. వార్తాపత్రికల విస్ఫోటనం గురించి విపులంగాను వివరించిన రచయితకు, ఇంజనీర్ అయిన పేపర్‌బాయ్ గురించి వివరించిన (యువలోకానికి స్ఫూర్తి కలిగెలా) రచయితకు అభినందనలు. ఫిబ్రవరి 21వ తేదీ నుండి విజయవాడలో వారం రోజులపాటు సురభి నాటకోత్సం జరిగాయని వివరంగా తెలియజేసిన రచయితకి కృతజ్ఞతలు. శ్రీ యం.కె.సుగమ్‌బాబుగారి "రెక్కలు" కవిత చాలా బాగుంది.

"పినాకిని"
అనకాపల్లి

రూట్స్ పవర్‌ఫుల్

రూట్స్ ఆర్ మోస్ట్ పవర్‌ఫుల్

ఎంతటి మహావృక్షానికయినా వ్రేళ్లే శ్రీరామరక్ష.

నిటారుగా నిలబడేందుకు, జీవనాధారమైన నీటిని అందుకొనేందుకు వ్రేళ్లే ముఖ్యం.

మఱ్ఱిలాంటి వృక్షాలయితే వ్రేళ్ల ద్వారానే ఫర్లాంగుల కొద్దీ విస్తరిస్తాయి. వాటి ఊడలే వ్రేళ్లవుతాయి. పరిస్థితి అనుకూలిస్తుంటే విస్తరణకు హద్దే ఉండదు. మఱ్ఱిమాను ఎంత విస్తరిస్తుందంటే దానిమూలం ఎక్కడుందో తెలియదు. మూలం కనుక్కోవడానికి పరిశోధకులు బయల్దేరుతారు. మూలం తెలుసుకోవడానికి మనిషికెప్పుడూ తపనే.

మనుషుల్లోనూ రూట్స్ ప్రభావం అంతా ఇంతా కాదు. ఈ వ్రేళ్లు కన్పించేవి కావు. అయితే కాని కన్పించే వ్రేళ్లకన్నా ఇవి మరింత పవర్‌ఫుల్.

అందుకేనేమో అలెక్స్‌హేలీ 'రూట్స్'కు అంతటి పేరొచ్చింది. అంతర్జాతీయంగా హేలీ 'రూట్స్' ఒక ఊపు ఊపేసింది. పలు ప్రపంచ భాషల్లోకి అనువాదమయింది. తెలుగులోనూ సహవాసి కలం నుండి 'ఏడుతరాలు'గా జాలువారింది.

పుస్తకమైనా, సినిమా అయినా, మరొకటయినా...సక్సెస్ కావాలంటే పాఠకుడు లేదా ప్రేక్షకుడు తనను తాను అందులో చూసుకోగలగాలి. బహుశా అందుకేనేమో కొన్ని సినిమాలు ఒక ప్రాంతంలో ఢంకా బజాయిస్తే మరొక ప్రాంతంలో మునగదీసుకుంటాయి.

తన మూలమెక్కడో చూసుకోవడానికి భారతీయ సంతతికి చెందిన ఒక మహిళ కొద్దికాలం క్రితం తన విదేశీ భర్తతో భారతదేశం వచ్చి విఫలయత్నం చేసిన సంగతి విన్నాం. శివనారాయణ చంద్రపాల్, రాంనరేష్‌శర్వాణ్, అల్విన్ కాళీచరణ్ ఆ పేర్లు వింటేనే మన గుండె అదోలా స్పందిస్తుంది. వారిలో కన్పించీ కన్పించని లక్షణాల నుండి ఏదో వెతుక్కొంటాం. అలాంటిది దాదాపు అరశతాబ్దం పాటు మూసుకుపోయిన మూలాలు తిరిగి తెరుచుకొంటే...ఇహ చెప్పనే అక్కర్లేదు.

ముషరఫ్ ఢిల్లీలోని తన తాతముత్తాతల ఇంటి సందర్శన, మన్మోహన్‌సింగ్ పాకిస్తాన్‌లో తాను పాఠాలు నేర్చుకొన్న పాఠశాల సందర్శన. బ్రిటిష్ పోలీసులకు ఎదురొడ్డి ధైర్యసాహసాలతో... బాలుడిగా యువకుడిగా తాను వీరోచిత పోరాటాలు నిర్వహించిన ప్రాంతాల్లో హరికిషన్ సింగ్ సూర్జిత్ పర్యటన. ఎంత ఉద్విగ్న భరిత క్షణాలు అవన్నీ. ఆనాటి స్నేహితులకు పరిచయస్తులకు మాటల్లో చెప్పలేని అదో అనుభవం.

గత వారం వసీం అక్రమ్ అమృతసర్ పర్యటన కూడా అలాంటిదే. తన తండ్రి చౌదరీమహ్మద్ అక్రమ్‌తోపాటు అమృతసర్ జిల్లాలోని చవినాదేవి గ్రామాన్ని వసీం అక్రం సందర్శించారు. ఆ సందర్శన ఎంత సంచలనం కల్గించిందో, 1947కు ముందు తాను గడిపిన ఇంటిని చూసి చౌదరి ఎంత తబ్బిబ్బయ్యారో! వసీం అక్రం పూర్వీకులది తమ ఊరేనని తెలిసి ఊరిజనం అంతకంటే ఎక్కువగా తబ్బిబ్బయ్యారట.

మెల్లమెల్లగా తెరుచుకొంటున్న మూలాలు మళ్లీ మూతబడకుంటే
ఇలాంటి ఉద్విగ్న సన్నివేశాలు మరెన్నింటినో
మనం చూడవచ్చు.

అందుకే అంటారు....
"రూట్స్ ఆర్ మోస్ట్ పవర్‌ఫుల్" అని...

✿

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం...	... 4
కవర్ స్టోరీ	... 5
జీవనశైలి	... 10
బాలలకథ	... 11
బాలనేస్తాలు	... 12
ఇంతి సంగతులు	... 16
కచేరి	... 17
ఆరోగ్యం	... 18
పుస్తక పరిచయం	... 20
ఓరా!	... 21
న్యాయసలహాలు	... 24

ఇంకా...



కథ ... 8, 9

దారిచూపిన పాదాలు

రియల్ స్టోరీ ... 14, 15

కళాసాహితి . . . 22, 23

K.V.R. B.Com., B.L., (Director)

SPEAK ENGLISH FLUENTLY

తెలుగు తెలిస్తే చాలు...

మీరు ఇంట్లోనే ఉండి సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి!

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు మరి మీరూ...

స్టూడెంట్ అభిప్రాయం

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ ఫ్లూయెంట్‌గా మాట్లాడలేకపోయేవాడిని. నాకు ఒక మిత్రుని సలహా లభించి కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్సు తెప్పించి చదివాను. కేవలం ఒక్క నెలరోజుల్లోనే చక్కగా ఇంగ్లీష్ మాట్లాడగలుగుతున్నాను.

– జె.వి.రావు, విజయవాడ.

ఈ కోర్సుతో 25 గిఫ్ట్ పుస్తకాలు ఉచితం!

1. హిందీ స్పీకింగ్ కోర్సు, 2. తమిళ్ స్పీకింగ్ కోర్సు 3. కన్నడ స్పీకింగ్ కోర్సు, 4. మలయాళం స్పీకింగ్ కోర్సు... ఇలా 12 భారతీయ భాషలు (12 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఇంగ్లీష్ డిక్షనరీ 2. వర్డ్ పవర్ 3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ 4. వెర్బ్స్ డిక్షనరీ 5. సినానిమ్స్ & యాంటోనిమ్స్ డిక్షనరీ. (5 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఈజీ మనీ ఎర్నింగ్ కోర్సు, 2.సీక్రెట్ మ్యాజిక్ కోర్సు, 3. ఇండ్స్ స్పోర్ట్స్‌మెన్ కోర్సు, 4. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోర్సు, 5. సక్సెస్‌ఫుల్ ఎగ్జామినేషన్ కోర్సు, 6. యోగా కోర్సు, 7. పా 'మిస్టరీ' కోర్సు, 8. కిచెన్ ట్రీట్‌మెంట్ కోర్సు, (8 ఇన్ 1 పాకెట్ సైజులో) గిఫ్ట్ పుస్తకాలు సైజు 9 cm X 11 cm లోపు, కోర్సు మెటీరియల్ సైజు 18cm x 24cm లోపు ఉంటాయి. *ఈ ఇంగ్లీష్ కోర్సు తర్వాత మరో నాలుగు నెలల కోర్సు కూడా ఉంది. ఈ కోర్సులు అతి తక్కువ నియమిత నామమాత్రపు ఫీజుతో పంపుతాము. మీరు కావాలనుకుంటే పొందవచ్చు. తప్పకుండా తీసుకోవాలన్న ఎలాంటి నిబంధన లేదు.

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు

నెల్లూరులో ఒక్కరోజులో స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి రికార్డ్ సృష్టించిన ప్రోగ్రామ్‌లో కె.వి.ఆర్. ఇంగ్లీ ప్రొఫెసర్లు, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, ఒంగోలు, కడప, ఏలూరు, చిత్తూరు, కర్నూలు, కావలి... లలో కూడా నిర్వహించి రికార్డ్ సృష్టించారు.

ప్రస్తుతమున్న కూపన్ పంపండి లేదా ఫోన్ చేయండి.

CHENNAI:
044-55519114.
0-9383302010.
0-9282107404.

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. ఛార్జీలు ఎక్కువ నామమాత్రమే కనుక చెప్పిన ఫోన్ చేసి కూడా మీ పూర్తి పేరు, ఇంటి నెం. వీధి పేరు, పిన్‌కోడ్‌తో వివరంగా మీ అడ్రసు తెలియజేసి కోర్సు పొందవచ్చును. పై నెంబర్లలో ఏ ఫోన్‌కు అయినా మీ అడ్రస్ చెప్పండి. కోర్సు వి.పి.పి.లో పొందండి. ఇంకా ఆలస్యం ఎందుకు.... వెంటనే రింగ్ చేయండి.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

3249

SINCE 1990

KVR INSTITUTE

AWARD WINNER

ఉచితం! రూ.100/- లు విలువచేసే 'మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు' (రంగుల ఇంగ్లీష్‌లో)

No.76 (S), Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ఒక నెల కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్సు, ఒరిజినల్ బుక్స్, కోర్సుకు ఉపయోగపడే పేపర్ బుక్స్, 25 గిఫ్ట్ పుస్తకాలు, 'ఇష్టమైన ఇంగ్లీషు - సులభమైన కిటుకులు' పాకెట్ సైజు పుస్తకం మరియు ఉచితంగా రూ.100/- లు విలువచేసే 'మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు' (రంగుల ఇంగ్లీష్‌లో) అన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మెన్‌కు మొత్తం రూ.441/-లు ప్లస్ చెల్లించి పార్సెల్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

....

.... Pin Code: ☐☐☐☐☐☐

* SERVICE TAX INCLUDED

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **HYDERABAD:** **Dilsukhnagar.** Setwin Building, Opp: Venkatadri Theatre, Ph: 24141919, Cell:9848544519. **Ameerpet.** Dhanunjaya Chambers, Near: Saradhi Studio, Yousufguda Main Road, Ph: 30913546. **Uppal.** Above Bajaj Show Room, Jetta Mallaiah Complex, Ph: 27202461.● **SECUNDERABAD:** # 116, College of Technology & Engineering Building, Opp: Hotel Abhiruchi, Paradise Circle, S.D.Road, Ph:55310632, Cell:98492 35031. ● **NELLORE:** D.No.17/704, Chakali Veedhi, V.R.College Centre. Ph:2342347. ● **CHITTOOR:** II Floor, M.B.R.Complex, D.i.Road, Ph: 229821. Cell: 9440078539. ● **NALGONDA:** Opp: Kanakadurga Temple, RAMAGIRI. Cell: 9440828540. ●**HANMAKONDA:** 2nd Floor, Beside: C.P. Reddy Complex, Main Road, Chowrasta. Ph: 2571905, Cell: 9849499920. ● **ANANTAPUR:** Opp: Srinivasa Tutorial, Near: Raviteja Hotel Lane, Kamala Nagar. Cell: 9440200216. ● **VIZIANAGARAM:** 2nd Floor, Fathima Plaza, Near: R.T.C. Complex, Ph: 551210.

పై కేంద్రాలలో ప్రత్యక్ష శిక్షణలో చేరే విద్యార్థులు ఫీజు చెల్లించిన వెంటనే స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్ట్ కోచింగ్ మెటీరియల్ 7 పుస్తకాలు + KVR ఫోల్డర్ ఫైల్ ఉచితంగా అడిగి తీసుకోండి.

కార్టూన్ కదంబం



ఏషియన్ ఏజ్ సౌజన్యంతో



హిందూ సౌజన్యంతో

మనవాడు కూడా క్లాసులు బాయ్‌కాట్ చేసి ఇంట్లోనే ఉంటున్నాడు. వీడు కూడా యం.పీ అయ్యేట్టున్నాడు.

డెక్కన్ క్రానికల్ సౌజన్యంతో



-మన కొత్త పార్టీ ఎన్నికల గుర్తు ఇదేనండి!

ప్రకృతి మనమాట వింటుందా!?

భూమి, భూ వాతావరణంలో మనమెంత క్షేమమో మనకే తెలియని అజ్ఞానాంధకార జ్ఞానులం! ప్రకృతి పరిణామక్రమంలో భాగంగా ఈ భూమి చుట్టూ ఓజన్ అనే రక్షణకవచం ఏర్పడ్డంతో భూ వాతావరణంలో కొన్ని స్థిరమైన, ప్రాణికోటి అస్థిత్వానికి అనుకూలమైన మార్పులు జరిగాయి. అయితే ఆ సురక్షితాలలో కొన్ని మానవ తప్పిదాల వల్లకూడా నాశనమవుతున్నాయి. ఆరు ఋతువులకు అనుగుణంగా ఎండా వాన చలి ఉండటంలేదు. మండు వేసవిలోనూ వడగళ్ళ వానలు, పిడుగుపాటులు వస్తున్నాయి. వర్షాకాలంలో మండుటెండలు కాస్తున్నాయి. మరో పక్క సునామీల లాంటి ఉపద్రవాలు, భుజ్-లాతూర్ భూకంపాలు, అగ్ని పర్వతాలు పేలడాలు, భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోవడాలు, ఓజోన్ పొరకు పంచర్లు పడటాలు, భూగర్భ జలాలు ఇంకిపోడాలు, మంచు కరిగిపోయి హిమాలయాలు ఎత్తు తరిగిపోడాలు... ఇలా ఎన్నెన్నో కనబడే, కనబడని విపరిణామాలు జరిగిపోతున్నాయి. సుడిగాలి, తుపాన్‌లను మళ్ళించడం "ట్విస్టర్" లాంటి ఇంగ్లీషు సినిమాల్లో చూసి ఆహా... ఓహో అనుకోవడమేనా మనం చేయగల్గింది?! అసలు ప్రకృతి మనమాట వింటుందా, మనమే ప్రకృతి మాత ఒడిలో బుద్ధిగా మసలుకోవాలా?!

పొత్తూరి రాజేంద్రప్రసాద్‌వర్మ

గత వారంరోజుల్లో కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాలో రెండుసార్లు అనుకోకుండా వడగళ్ళ వానలు కురిసాయి. పిడుగులు పడి సుమారు ఇరవైమంది చనిపోయారు. యాభైకి పైగా పశువులు చనిపోయాయి. పంటలు, మామిడి తోటలకు విపరీతమైన నష్టం వచ్చింది. ఇటీవలే నల్లగొండజిల్లాలో కూడా వడగండ్ల వానలు కురిసి రైతులను నష్టపరిచాయి. ఇలా ప్రతీజిల్లాలో ఏదో ఒక ప్రకృతి వికృతుల వల్ల జరగరాని ఊహించని నష్టాలు జరిగాయి. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఏ విధంగా ఉంటాయో ఎవరూ ఊహించడం కష్టం. ఎన్ని పరిశోధనలు జరుగుతున్నా ఎన్ని సాంకేతిక అంచ నాలు వేస్తున్నా ఒకొక్కప్పుడు వాతావరణ పరిస్థితులు గతి తప్పుతుంటాయి. వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవడానికి శాస్త్రవేత్తలు కొంతకాలంగా పరిశోధనలు చేస్తున్నప్పటికీ పూర్తి స్థాయి ఫలితాలు లభించలేదు. ప్రకృతిని నియంత్రించడానికి ప్రకృతి వైపరీత్యాలను అనుకూలంగా మార్చుకోవడానికి పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. ప్రకృతి కన్నెర్ర చేస్తే మానవజాతి అతలాకుతలం అయిపోతుంది. అయితే దానిని మానవుడికి అనుకూలంగా మార్చుకున్నట్లయితే ఫలితం ప్రయోజనకరంగా ఉంటుంది. వాతావరణంలో హెచ్చు తగ్గుల వల్ల ప్రతి సంవత్సరం ఎక్కడో ఒక దగ్గర విపరీతమైన నష్టం వస్తోంది.

వాతావరణ నియంత్రణ

1940 నుంచే వాతావరణాన్ని నియంత్రించాలనే పరిశోధనలు కృత్రిమవర్షంతో ప్రారంభమయ్యాయి. అప్పటి పరిశోధకులు 'మంచు స్ఫటికాలు' మబ్బులో ఉన్నట్లయితే వాన ఏర్పడుతుందని కనుగొన్నారు. తేమను వేగంగా కుదించేలా చేసి

వాన చినుకులు ఏర్పడటానికి ఈ స్ఫటికాలు ఉపయోగపడతాయని గుర్తించారు. 1960 నుంచి కృత్రిమవర్షాలు కురిపించడానికి ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు ప్రారంభమయ్యాయి. 1971లో ఉత్తర వియత్నాంతో జరిగిన యుద్ధ సమయంలో అమెరికా కృత్రిమ వర్షాలకు చేసిన ప్రయత్నం వివాదాస్పదం కావడంతో ఈ పరిశోధనలవైపు ప్రపంచం దృష్టి మళ్లించింది. వియత్నాంలో లావోస్ ప్రాంతంలో సైనికులకు ఆహారాన్ని సరఫరా చేయడానికి దగ్గర దారులు ఉన్నాయి. నీటిమార్గాలు కూడా ఉన్నాయి. ఆహార పదార్థాలు ఈ ప్రాంతం నుంచి సరఫరా కాకుండా చూడాలని అమెరికాలో యుద్ధనిపుణులు ఎంపిక చేసిన ఆకాశమార్గంలో నాలుగు సంవత్సరాలపాటు ప్రత్యేక విమానాలను పంపించి సిల్వర్ ఆయోడైడ్ ఉప్పును కుప్పించారు. దీంతో ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసాయి. పెనుతుఫానులు వచ్చాయి. నీటి ప్రవాహాలు పొంగి జనజీవనం స్తంభించిపోయింది. లావోస్‌కు వెళ్లవలసిన దారులన్నీ మూసుకుపోయాయి. దీంతో ఆహార సరఫరా కూడా నిలిచిపోయింది. ఈ విషయం వివాదం అయిపోయి ఐక్యరాజ్యసమితి దృష్టికి కూడా వచ్చింది. ఇతర దేశాల్లో వాతావరణంలో మార్పులు తీసుకువచ్చే ప్రయత్నాలు యుద్ధ సమయంలో అనుసరించకూడదని ఐక్యరాజ్యసమితి ప్రపంచదేశాలకు హెచ్చరిక చేసింది.

గాలిని నియంత్రించడం

ప్రకృతిలో ప్రధానమైనది గాలి. గాలికి ఎంతో శక్తి ఉంది. వాయుగుండంగా ఏర్పడి ఎంతో శక్తివంతంగా ప్రకృతిని వికృతి చేయవచ్చు. ఎడారుల్లో ఇసుక తుపాన్‌లను రేపవచ్చు. వాతావరణంలో గాలి ప్రయాణాలు ఉంటాయి. అత్యంతవేగంగా ప్రయాణించే వాయువును తన ప్రయాణదిశను మార్చుకోవాలంటే ఉష్ణోగ్రతలో ఒక డిగ్రీ సెంటీగ్రేడు చొప్పున మార్పు తీసుకురావలసి ఉంటుంది. అలాకాకపోతే నూరు చదరపు కిలోమీటర్ల పరిధిలో గాలివేగాన్ని ప్రతి సెకనుకు కొన్ని మీటర్ల చొప్పున నియంత్రించవలసి ఉంటుంది. ఈ ప్రయోగం విజయవంతం అయినప్పటికీ దీనిని అమలు చేయడం కష్టసాధ్యమని, ఖర్చుతో కూడుకున్నదని శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. ఈ విధానాన్ని అమలు చేయాలంటే పదిహేను కిలోమీటర్ల పరిధిలో ఒక గ్రిడ్‌ను నిర్మించాలి. ఈ గ్రిడ్‌లోకి పెద్ద అద్దాలను తీసుకువెళ్లే ఉపగ్రహాలను వినియోగించాలి. వీటి ద్వారా సూర్యకాంతిని భూగోళంపై కావలసిన ప్రదేశాలపై పరావర్తనం చెందేలా చేస్తారు. అదేవిధంగా అవసరం అయిన చోటుకు తరలించేదానికి వీలుగా 'విండ్ టర్బయిన్'లు రూపొందించవలసి ఉంటుంది. ప్రమాదకరమైన గాలి ప్రభంజనం దూసుకువస్తున్న దిశలో ఈ టర్బయిన్‌లను నిలబెట్టవలసి ఉంటుంది. పెద్దసైజు గాలిమరల మాదిరిగా ఉండే వీటిని అతివేగంగా తిరిగేలా చేస్తారు. ఈ విధంగా తిరగడంవల్ల గాలి ప్రభంజనంలో వేగాన్ని నియంత్రించడంతోబాటు దానిని వెనక్కి తిప్పి కొట్టవచ్చునని శాస్త్రవేత్తలు నమ్మకంగా చెబుతున్నారు. ఈ గాలి ప్రభంజనం సముద్రాలపై నుంచి ప్రయాణించే సమయంలో ఎంతో శక్తిని సమకూర్చుకుంటుంది. తీరాన్ని తాకే సమయంలో మహోధృతంగా తయారవుతుంది. అందువల్ల ఈ ప్రభంజనం సముద్రంపై నుంచి ప్రయాణించే సమయంలో సముద్రపు నీటి ఆవిరిని తనతో కూడగట్టుకోకుండా చూడాలి. ఇలా అయితే ఉధృతి తగ్గి అది బలహీనం అవుతుంది. ఇందుకోసం ఇది ప్రయాణించే సముద్ర ఉపరితలంపై 'ఆయిల్ ఫిల్మ్' ఉంచాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ప్రభంజనం ఆవరించినమేర ఆలివ్ ఆయిల్ నాన్-టాక్సిన్ నూనె చుక్కలను చల్లడం ద్వారా 'ఆయిల్ ఫిల్మ్' ఏర్పడుతుంది. ఈ విధానం వల్ల నీరు ఆవిరిగా మారకుండా నిరోధిస్తుందని శాస్త్రవేత్తలు నిరూపించారు.

ఈ ప్రయోగాలకు ఆధ్యుడు

వాతావరణంలో వచ్చే మార్పులను నియంత్రించాలని ప్రయోగాలు చేయడంలో మొట్టమొదట కృషి చేసిన వ్యక్తిగా రాక్‌హోఫ్‌మన్‌ను పేర్కొనవచ్చును. ఇతను ఎడ్వర్డ్ లోరెంజు శిష్యునిగా ప్రసిద్ధి చెందాడు. మాసాచుసెట్సు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పరిశోధకుడిగా ఎడ్వర్డ్ పనిచేసేవాడు. అయితే అతని ప్రయోగాలు అంతంత మాత్రంగా ఉండగా ఆయన శిష్యుడైన రాక్‌హోఫ్‌మన్ చేసిన ప్రయోగాలు మాత్రం అందరి దృష్టిని ఆకర్షించాయి. హోఫ్‌మన్ అమెరికాలో మసాచుసెట్సులో లెక్సింగ్టన్‌కు చెందిన ఆట్మాస్ఫిరియక్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్' సంస్థకు సలహాదారుగా పనిచేస్తున్నాడు. తన గురువు ఎడ్వర్డు చేసిన కొన్ని ప్రయోగాలు కొనసాగించడంతో బాటు వాతావరణంలో మార్పులను నియంత్రించడానికి ప్రత్యేకమైన పరిశోధనలు జరిపి ఎంతోమంది శాస్త్రవేత్తలను ఆకర్షించాడు. ఇతను ప్రతిపాదించిన అంశాల ఆధారంగా ప్రపంచదేశాలు కొన్ని ప్రయోగాలకు కూడా పూనుకున్నాయని చెబుతారు. వాతావరణం ఎప్పుడూ ఒకేలా ఉండదు. నిలకడలేనితనం దాని ప్రత్యేకత. ఈ లక్షణాలను అనుకూలంగా మలచుకోవడం ద్వారా వాతావరణంలో కృత్రిమ మార్పులకు శ్రీకారం చుట్టవచ్చునని ఆయన నిరూపించారు. పరిమితమైన వనరుల ద్వారా వాతావరణాన్ని లొంగదీయవచ్చునని పేర్కొన్నారు.

వాతావరణ అంశాలను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ వాయుగుండాలు, అల్పపీడనం, తుపాన్‌లను ముందుగా పసిగట్టే కంప్యూటర్ సాంకేతిక వ్యవస్థ సహాయంతో పరిమిత పరిధిలో వాతావరణాన్ని నియంత్రించవచ్చునని 'స్టిమ్యులేషన్' అనే ప్రయోగం ద్వారా నిరూపించారు. న్యూమరికల్ వెదర్ ప్రిడిక్షన్ మోడల్సును ఈ ప్రయోగంలో ఆయన ఉపయోగించారు. అప్పట్లో వాతావరణం యొక్క ప్రవర్తనను, పరిస్థితులను ప్రభావితం చేసే అంశాలను ఆయన 'మేథమెటికల్ మోడల్సు'లో సూత్రబద్ధం



భూకంపాల నమోదు యంత్రం

ప్రకృతి విలయాల్ని తట్టుకోవడంలో క్యూబా

పెట్టుబడీదారీ ప్రచారయంత్రాంగం ప్రకృతి విలయాలు- వాటి బాధితుల పట్ల ఓ తప్పుడు భావజాలాన్ని కలిగించే పనిలోనే ఉన్నాయి. సునామీ లాంటివి ఏ దేవుడి శాపమనో, మనం నివారించలేని ప్రకృతి తాండవం అనో, మానవులం నిమిత్తమాత్రులం అని నమ్మించే ప్రయత్నంలోనే తలమునకలై ఉన్నాయి. కానీ క్యూబా ప్రజాప్రభుత్వం అలా ప్రజల్ని వారివారి నమ్మకాలకు నిర్ధాక్షిణ్యంగా వదిలేయలేదు.

క్యూబా ప్రభుత్వం తుపాన్‌లాంటి ప్రకృతి బీభత్సాలను, దాని వినాశనాన్నుంచి ప్రాణ, ఆస్థి నష్టాలను ఎలా తగ్గించుకోవచ్చో ప్రజలకు శిక్షణనిచ్చి సిద్ధం చేసింది. ముఖ్యంగా ఇలాంటి సందర్భాలలో ప్రజలు మూఢనమ్మకాలకు, అభూతకల్పనలకు గురికాకుండా చైతన్యపరిచింది. వేలాదిమంది ప్రజల్ని కేవలం కొద్ది గంటల్లోనే ఖాళీ చేయించి ఎత్తయిన ప్రాంతాలకు తరలించడంలో యంత్రాంగానికి శిక్షణ ఇచ్చారు. 2001 సంవత్సరంలో వచ్చిన 4వ లెవల్ ప్రమాదకర తుపాన్‌లో, గంటకు 125 కి.మీ.ల వేగంలో వీచే పెనుగాలుల్లో ఏడు మిలియన్ల ప్రజల్ని కొన్ని గంటల్లోనే కాపాడారు. కేవలం ఐదుగురు క్యూబన్లు మాత్రమే చనిపోయారు. ఇదే తుపాన్ ప్రమాదంలో సెంట్రల్ అమెరికాలో 20 మంది చనిపోయారు. కాలిఫోర్నియాలో కూడా క్యూబాలో కంటే ఎక్కువమంది చనిపోయారు. క్యూబన్ మెథడ్ ప్రకారం "బోధన-సిద్ధపరచడం-హెచ్చరించడం-విలయాల్ని ఎదురించడంలో ప్రజలందరి చొరవ ఉండేలా కదిలించడం" అనే విధానాన్ని కాలిఫోర్నియా అవలంభించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని నివేదికలు వెల్లడించాయి. 2004లో ఓక్స్‌ఫామ్‌కి చెందిన ఒక అధ్యయన సంస్థ ఈ క్యూబా పద్ధతిపై పరిశోధన చేసి 68 పేజీల నివేదికను తయారుచేసింది. మహిళా, విద్యార్థి విభాగాలు, ట్రేడ్ యూనియన్ రంగాలలోని రాజకీయ నిబద్ధత ఉన్న ప్రజాకార్యకర్తలు ఇలాంటి విపత్తు సమయాల్లో ఒక ప్రత్యేకమైన బాధ్యతల్లోకి వచ్చేస్తారు. ఈ కార్యకర్తలు ప్రజల్ని సమాయత్తం చేసి వారిచేతనే ప్రకృతి బీభత్సం నుంచి తక్కువ నష్టాలతో బయటపడేటట్లు చేస్తారు. స్కూళ్ళలాంటి భవనాలను షెల్టర్లుగా, బస్సులను ప్రజల్ని తరలించేందుకు అనుగుణంగా వెంటనే రూపొందించేస్తారు. హేమ్ రేడియోలల్లాంటి ప్రసారమాధ్యమాలను వెంటనే ఈ కార్యకర్తలు స్వాధీనపర్చుకుంటారు. తుపాన్ హెచ్చరికలకో, సూచనలకో తక్షణమే ఉపయోగంలోకి తెచ్చేస్తారు. విపత్తు వచ్చాక ఆలోచించడం, తగిన స్థావరాలు వెతుక్కోవడంగా కాక మామూలు సమయాల్లోనే తగు పథకాలను, ఏర్పాట్లు చేసే ఉంచుతారు. కాకితో కంబురంపగానే అన్నంత సిద్ధంగా ఉంచుతారు. అలాంటి సమయాల్లో ఎవరెవరు ఏఏ పాత్రలో ఏఏ డ్యూటీలో నిమగ్నమవ్వాలో ముందే నిర్ణయమైపోతుంది.

చేశారు. ప్రయోగం చేసే సమయంలో అవే మోడల్సును వెలికితీసి ప్రస్తుత వాతావరణంలో డేటాను వాటిలో ఇమిడ్చారు. ఇలా చేయడం వల్ల వాతావరణంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. భవిష్యత్‌కు సంబంధించి రాబోయే ఉపద్రవాలను 'ప్రొజెక్షన్' విధానంలో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ సమాచారం రేడియో, టీవీల్లో వచ్చే వాతావరణ హెచ్చరికల్లా కేవలం సమాచారంవలే కాకుండా ఎదుర్కొనే ప్రత్యామ్నాయ పరిస్థితులను తెలుసుకొనేవిధంగా రాక్‌హోఫ్‌మన్ ఉపయోగించుకున్నారు. అంతేకాకుండా భూ మండలంలో ఉత్తరం నుంచి దక్షిణదిశగా శీతల వాయువులు పయనిస్తున్నాయన్న విషయాలను తెలుసుకోగలిగితే వాటిని దారి మధ్యలో మార్గాన్ని మళ్లించి మరో దిశకు మార్చవచ్చునని స్టిమ్యులేషన్ మోడల్సు ద్వారా హోఫ్‌మన్ నిరూపించారు. గతకొంతకాలంగా వాతావరణంలో అధిక అల్ప పీడనాల ప్రయాణాలను, హెచ్చుతగ్గుల్ని వెదర్ ఫోర్‌కాస్టింగ్ వ్యవస్థ గుర్తించడం, అంచనా వేయడం చేస్తోంది. ప్రజలకు దీని ద్వారా హెచ్చరికలు చేస్తోంది. దీనివల్ల ఉపయోగం అంతగా లేదని, ముప్పురాకుండా చూడటం ప్రధానమని ఈయన గుర్తించి అందుకు అనుగుణమైన కృషిని కొనసాగించారు.

నియంత్రణ వ్యవస్థలు

ప్రకృతి కన్నెర్ర చేయడం, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడటం సాధారణంగా జరిగే విషయాలు. వీటి దిశలను మార్చడానికి, నిర్వీర్యం చేయడానికి అగ్రరాజ్యాలు రకరకాల ప్రయత్నాలు చేస్తాయి. ఈ ప్రయత్నాల వల్ల ముప్పు నుంచి ఆయా దేశాలు తప్పించుకుని చిన్నదేశాలు నష్టపోయే ప్రమాదం ఉంది. అమెరికా వైమానిక దళం వాతావరణ నియంత్రణ వ్యవస్థల ద్వారా యుద్ధవ్యూహాలను రూపొందించడానికి ప్రయత్నాలు చేస్తోందని తెలిసింది. సొంత వాతావరణ నియంత్రణ వ్యవస్థల ద్వారా విపత్తును పక్కనున్న దేశాలవైపు నెట్టివేస్తూ ప్రమాదకర వాతావరణాన్ని సృష్టించే అవకాశం ఉంది. ప్రకృతి ఉగ్రరూపం నుంచి తప్పించుకోవడం ఏ దేశానికైనా అవసరం. అయితే అందులో భాగంగా దేశాలమధ్య వివాదాలు ఏర్పడకుండా చూసుకోవలసిన పరిస్థితి ఉంది. ఈ విషయంలో ప్రపంచదేశాలన్నీ ఒకేమాట మీద నిలబడాలి. ఎవరికి ఏ దేశానికి హాని వాటిల్లకుండా దేశాలన్ని కలసికట్టుగా నియంత్రణ వ్యవస్థ అమలుకోసం ప్రయత్నించాలి. ఏ దేశానికి హాని కలిగించని రీతిలో సముద్రాల మధ్యకి ఈ ప్రభంజనాలు తిప్పికొట్టాలి. లేదా అది బలహీనమయ్యేలా చూడాలి. ప్రయోగాలు ఎంతవిజయవంతం అవుతున్నాయో వాటివల్ల వినాశనాలు కూడా ఎదురవకుండా చూడవలసిన అవసరం ఉంది.

ఐక్యరాజ్యసమితి కృషి

1971లో ఉత్తర వియత్నాంలో భారీ వర్షాలు కురిపించడం వెనుక అమెరికా హస్తం ఉందని అమెరికాలో జాక్ అండర్సన్ అనే పాత్రికేయుడు వెలికితీయడంతో ప్రపంచ దృష్టి ఈ ప్రయోగంపై మళ్లింది. దీనికి ఆయన 'ఆపరేషన్ పాప్' అని నామకరణం చేశారు. ఈ వార్త గుప్పుమనడంతో అమెరికా గుట్టు విప్పవలసి వచ్చింది. ఈ చర్య విద్రోహక చర్యకాదని నమ్మించడానికి, కృత్రిమవర్షాలు కురిపించడానికి ప్రయత్నాలు చేయలేదని ప్రపంచదేశాలను నమ్మించడానికి చూసింది. ఈ విషయాన్ని ఇతర దేశాలు నమ్మినా నమ్మకపోయినా 1974లో అగ్రరాజ్యాలు సమావేశమై ఒక ఒప్పందానికి వచ్చాయి. ఇటువంటి ఎత్తుగడలను భవిష్యత్‌లో ఎప్పుడూ అవలంభించరాదని నిర్ణయించాయి. ఈ విషయంపై మూడు సంవత్సరాలు సుదీర్ఘమైన చర్చలు, వాదోపవాదాలు జరిగాయి. కాగా 1978లో ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. సైనిక అవసరాల కోసం వాతావరణంలో మార్పులు తీసుకురాకూడదని, వాతావరణంలో సైనికజోక్యం తగదని ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

మనమేం చెయ్యాలి!?

వాతావరణంలో మార్పులు వల్ల విధ్వంసం జరగకుండా చేయడానికి ప్రపంచదేశాలు కృషి చేయవలసి ఉంది. ఈ ప్రయోగాలు విజయవంతం అయినా ఎప్పటికప్పుడు నియంత్రణ చేసినట్లయితే అనూహ్యంగా వచ్చే ప్రమాదాల నుంచి నివారణ చేయవచ్చు. తుపాన్‌లు, భూకంపాలను ఎప్పటికప్పుడు నివారించినట్లయితే ప్రజల్లో ఆందోళన తగ్గించవచ్చు. ప్రకృతిని అదుపులోకి తీసుకురావడానికి శాస్త్రవేత్తల ప్రయత్నాలు ఫలితాలు ఇచ్చినట్లయితే సునామీలు వంటి ప్రకృతి వైపరీత్యాలను కూడా నివారించవచ్చు. ప్రపంచంలో కొద్ది దేశాలకు మాత్రం పరిమితం అయిన ఈ ప్రయోగాలు అన్ని ప్రాంతాల్లోనూ అమలయ్యేలా చూడాలి. శత్రువు మన మీదకు దండెత్తి వస్తున్నప్పుడు శత్రువును నిర్మూలించాలి. అయితే ప్రకృతి శత్రువును నిర్మూలించే శక్తి సామర్థ్యాలు మనుషులకు ఇంకా ఏర్పడలేదు. అందువల్ల మనపైకి వచ్చే శత్రువును నిర్వీర్యం చేసి బలహీనపరచడం లేదా ప్రమాదం లేని చోటుకు మళ్లించడం వంటివి చేయాలి. ఇందుకోసం వాతావరణ నియంత్రణ వ్యవస్థలు పనిచేసినట్లయితే ప్రకృతివైపరీత్యాలను తగ్గించవచ్చు. అనూహ్యమైన ప్రాణనష్టం, ధన నష్టం తగ్గించవచ్చును. ✤





సముద్రం అడుగున ఏర్పాటు చేసే సిస్మోగ్రాఫర్

తుపాన్‌ల విషయంలో హోఫ్‌మన్ చేసిన కొన్ని ప్రయోగాలు ప్రస్తుత శాస్త్రవేత్తలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. తుపానుల రాకను గుర్తించడానికి, వాటి తీవ్రతను అంచనా వేయడానికి ప్రస్తుతం 'ఫోర్ డైమన్షనల్ వేరియేషనల్ డేటా అసిమిలేషన్, అనే పద్ధతిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనిని మార్పు చేయడానికి ఆయన కృషి చేశారు. ఇందులో కొన్ని కొత్త విధానాలను ప్రవేశపెడుతూ 'కంప్యూటర్ స్టిమ్యులేషన్' పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతి ప్రయోగశాలలో చేసి అందరి మన్ననలను ఆయన పొందాడు. అయితే ప్రత్యక్షంగా ప్రయోగరూపంలో చేయడానికి 1992లో హోఫ్‌మెన్‌కి అవకాశం లభించింది. ఆ ఏడాది హవాయిలోని కాయ్ దీపంలో వాయుగుండం వస్తుందన్న పరిస్థితులను ప్రయోగశాల స్థాయిలో గుర్తించాడు. ఈ స్టిమ్యులేషన్ సాయంతో ఆయన వాయుగుండం దిశను మార్చడం ద్వారా కాయ్ ద్వీపానికి నష్టం కలగించకుండా తప్పించాడు.



19.7.2000న మధ్య యూరోపియన్ సైక్లోన్ రిజెకా డీప్ స్పేస్ -4 మేఘమథనం ప్రయోగంలో ఏర్పడ్డ కృత్రిమ మేఘాలు.

బింగి సత్యనారాయణ

వేసవికాలం. సూరీడు నడినెత్తిమీదికొచ్చి తన ప్రచండ ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రోడ్డుపై జోళ్లు లేని పోచమ్మ అడుగులు భారంగా పడుతున్నాయి. వెనకాల బుడిబుడి అడుగులువేసే నాలుగేళ్ల వయసున్న మరో రెండు పాదాలు... చకచకా నడుస్తున్నవాడు కాస్త మొరటు-మొండివాడిలా కనిపిస్తున్నాడు. ఇక పోచమ్మ చంకలో మరో రెండేళ్ల బిడ్డను అటూ ఇటూ మార్చి ఎత్తుకుంటోంది.

తలనూనె లేక రేగినజుట్టు... ఎర్రటి ఎండకు కందిపోయిన మొహం... ఎండిపోయిన పెదాలు... మెడలో పసుపుతాడు... పసిమి ఒంటిపై వీసమెత్తు బంగారంలేని ఎముకలు తేలిన దేహం. అటూ ఇటూ తిరగాడుతున్న ఆమె కళ్లలో ఎంతో ఆశ...ఆసక్తి, వెదుకులాట ప్రస్ఫుటంగా కనపడుతున్నాయి.

ఓ చేతిలో నగంచించిన ఫొటోముక్కను ఎదురుపడ్డ ప్రతి ఒక్కరికీ చూపిస్తూ ఇతణ్ణి ఎక్కడైనా చూశారా అని ప్రాథేయపూర్వకంగా అభ్యర్థిస్తోంది. వారినుంచి తనకి నిరాశే ఎదురైయింది. తల్లి వెంట నడుస్తున్న కుర్రాడు ఐస్క్రీం బండి దగ్గర... కొట్టులో ఉన్న తినుబండారాల వంక... రోడ్డు పక్కనున్న పండ్ల బండి దగ్గర నిలబడి తినేవారివంక ఆబగా చూస్తున్నాడు. వాడి కళ్లలోని చూపులు అవి కావాలని చెప్పకనే చెబుతున్నాయి. అలా ఆగి చూస్తోన్న వాడికి ఏదోలా సర్ది చెబుతూ నడక సాగిస్తోంది పోచమ్మ. ఎందుకంటే తన దగ్గర రానూపోనూ బస్ చార్జీలకు తప్ప మరీ ఎక్కువగా లేవు. ఏమాత్రం ఓపిక తగ్గక, స్థయిర్యం కోల్పోక, ఈరోజు ఫొటోలోని వ్యక్తిని తప్పక కలుస్తానన్న దృఢ నిశ్చయమే ఆమెను వినుగులేకుండా నడిపిస్తోంది.

ఆ వ్యక్తి ఎవరోకాదు. మొదట మేసబావ - ఆ తర్వాత భర్త. ఒక సంవత్సరం క్రితం తన ఊరినుండి పని కోసం పట్నానికి వలసవచ్చాడు. ఆ వచ్చిన కొత్తలో కొన్నాళ్ల వరకు డబ్బులు నెల నెలా ఠంచనుగా పంపేవాడు. కాని ఆ తరువాత డబ్బులు, పక్కింటికి చేసే ఫోన్లు రావడం ఆగిపోయాయి. కనీసం తను ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో తెలుసుకునే వీలులేక ఆచూకీ లేకుండాపోయాడు.

పోచమ్మ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తను ఊళ్లోనే యథావిధిగా పంట పొలాల్లో కలుపు, నాట్లకు, కార్యాలలో పాచిపనులకు ఏ కాలంలో దానికనుగుణంగా మారి సంవత్సరకాలంగా నెట్టుకుంటూ వచ్చింది.

ఈ మధ్యనే తన ఊరతను బావకన్పించాడని, చాల బక్కచిక్కిపోయాడని, ఇంటికి వెళదామని రమ్మంటే ససేమిరా రానన్నాడని పోచమ్మకు చెప్పటంతో ప్రాణం లేచివచ్చినట్టయ్యింది. మరోపక్క బక్కచిక్కిపోయాడని దిగులు. తెలిసిందే తడవుగా, కన్పించిన చోటు అడ్రస్ తీసుకొని బయలుదేరింది. కాని ఫలితం శూన్యం. ఈసారి మాత్రం బావని

కలిసితీరుతానని దృఢ సంకల్పంతో ఉంది.

చివరగా ఓ టీ కొట్టు దగ్గరకొచ్చి నీడన నిల్చుంది. అక్కడున్న కూజాలోంచి నీళ్లను పిల్లలకు తాగించి తనూ తాగింది. అక్కడ నిలబడి సిగరెట్లు తాగుతున్న ఓ నలుగురి వంక చూసింది. వారినడిగితే ఏదైనా ప్రయోజనం ఉండొచ్చని దగ్గరగా చేరింది.

''అన్నా!'' అంది అప్యాయంగా. ఎంటన్నట్టుగా తిరిగిచూశారు.

"అన్నా! గీ ఫొటోలోని మనిషిని ఎడనన్న సూసిన్నానా!" ఆ ఫొటోని ఒకతను చేతిలోకి తీసుకున్నాడు. మిగతావారు దానికేసి తొంగిచూశారు.

''ఎక్కడా చూడ్లేదమ్మా!!'' అని సమాధానమిచ్చాడు.

"ఎవరితను అడిగాడు!"

"నా పెనిమిటన్నా!"

"ఐతే! ఎందుకు వెతుకుతున్నావు?" అన్నాడు ఫొటో చేతికిస్తూ.

"ఏంలేదన్నా!... గీ పట్నంల ఉప్పరిపని చేస్కోనికి వచ్చి ఏడాదైయింది. గప్పటినుండి గిక్కడనే ఉంటుండు" అంది కళ్లలోకి నీరు తెచ్చుకుంటూ.

''పోనీ, అడ్రన్ ఏదైనా ఉందా!'' లేదన్నట్టుగాతల అడ్డంగా వూపింది. "చూడమ్మా! ఈ సిటీలో అడ్రస్ ఉంటేనే దొరకడం మహా కష్టం. అలాంటిది అడ్రస్‌లేకుండా ఎలా వెతుకుతావు. ఎక్కడని వెతుకుతావు చెప్పు!! అస్సలు ఇక్కడున్నారని ఎవరు చెప్పారు?"

"మా ఇంటిపక్కనుండే మల్లేషమన్న జెప్పిందు".

"ఐతే, అతన్నే తీసుకుని వస్తే సరిపోయేది కదా!"

తనకీ ఆలోచన రానందుకు లోలోన తనకు తానే తిట్టుకుంది.

"సరే! ఇంకొంచెం ముందుకెళ్లి ట్రైచెయ్యి. దొరికితే నీ అదృష్టం" అని తిరిగి వాళ్ల సంభాషణలో జారుకున్నారు.

పోచమ్మ తిరిగి తన ప్రస్థానానికి నాంది పలికింది! తనకు తెలుసు! బావ సంవత్సరం నుండి ఇంటివైపు కన్నెత్తి చూడకపోవటానికి కారణం... తనకంటే అందమైన ఒకర్తెతో అక్రమసంబంధాన్ని

నెరపుతున్నాడని. అందుకే డబ్బులు ఇంటికి పంపటం లేదని తెలుసు. మొదట ఈ మాటలు తెలిసి జీర్ణించుకోలేకపోయింది. కాని చివరకు తను ప్రేమించి పెళ్లిచేసుకొన్న బావ కావాలి. అతని సాంగత్యం కావాలనే నిర్ణయానికొచ్చింది. బావ ఒప్పుకొంటే ఆ పర స్త్రీతో ఎలాంటి పొరపొచ్చాల్లేకుండా సర్దుకుపోయి ఉండాలనే స్థిర అభిప్రాయానికొచ్చింది.

"అమ్మా!" అన్నాడు కొడుకు.

నడుస్తోన్న పోచమ్మ వెనక్కి తిరిగింది.

"ఎందిరా!"

''నాయిన ఉండే ఇల్లు ఇంక ఎంతదూరం?" తనకే తెలియదు. సమాధానం ఏం చెప్పగలదు.

"గాడ్నెరా! అగో జూడు. గా ఎర్ర బంగళాకాడ్నె" అని సర్దిచెప్పింది.

"నాయిన గీడ ఎందుకుంటుండమ్మా?" ఏం చెప్పలేక ఊరుకుండిపోయింది.

తన భర్త కన్పించాలని ఇష్టదైవాన్ని ఎన్నిసార్లు మొక్కిందో! పొద్దుకుంగింది. అపార్ట్‌మెంట్ కాంపౌడ్ వాలు పక్కన కూలబడింది పోచమ్మ. చేతిలో ఉన్న ఫొటో వంక తీక్షణంగా చూసింది. నవ్వుతూ ఉన్నాడు తన బావ. ఆ నవ్వు వెనక ఎన్ని రహస్యాలో! ఎన్నిలీలలో! "బావా! ఏడున్నావు? పొద్దుగాల్ల నుంచి నీ గురించి మొత్తం దేవులాడ్తనే ఉన్నా!" కంటి ఒడ్డుదాటాయి నీళ్లు. పిల్లలు తల్లివంక ఏమి అర్థంకాక అదోలా చూస్తున్నారు. వారూ ఏడుపు మొహం పెట్టారు. అప్పట్నించి అక్కడ కూర్చుని చూస్తున్న అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ పోచమ్మ దగ్గరగా వచ్చాడు.

"అమ్మా! ఎందుకేడుస్తున్నావు" అన్నాడు వాచ్‌మెన్ అప్యాయంగా. తన సంగతిమొత్తం అతనిముందు ఏకరువుపెట్టి ఫొటో అందించింది.

"ఓహ్! ఇతనా!" అన్నాడు ఫొటోకేసి చూస్తూ. ఆ మాటకు అడుగంటిపోతున్న ప్రాణానికి ఊపిరులూదినట్టయ్యింది పోచమ్మకు.

కళ్లు పెద్దవిగా చేసుకొని "నీకు తెల్సా పెద్దనాయినా! తెల్సుంటే జెరచెప్పు. నీ కాల్మొక్తా బాంచెన్!" అంది ఆత్రుతగా.

"గీన పేరు పోచయ్య కదూ!" ఆ మాటకు అప్పటిదాకలేని ఆనందంతో తన మొహం వెలిగిపోయింది. ఔననట్టుగా తల ఊపింది. పోచమ్మలో చిగురించిన ఆశ, కొండంత చైతన్యాన్ని నింపింది.

"చెప్పు పెద్దనాయనా! ఏడ జూసినవు"

"మా ఇంటిపక్కనే ఉంటడు".

"జర సూపెట్టవు. నీకు దండంబెడ్తాను" అంది చేతులెత్తి.

వాచ్‌మెన్ కొద్దిసేపు ఆలోచించి ఓ కుర్రాన్ని పిలిచి కాసేపు తన డ్యూటీ చేయమని చెప్పి కదిలాడు. పోచమ్మకు తన బావ ఇల్లు చూపించి వచ్చినంత వేగంగా వెనుతిరిగాడు.

చిన్న రేకుల ఇల్లు... పక్కన యధేచ్ఛగా పారుతున్న డ్రైనేజికాలువ. పిల్లల్ని తీసుకొని తెరచివున్న ఇంట్లోకి అడుగుపెట్టింది. ఇల్లంతా అస్తవ్యస్తంగా ఉంది. ఏదో వానన... విడిచిన బట్టలు... వంటపాత్రలు...ఎక్కడివక్కడ పడిఉన్నాయి. పోచమ్మ చూపులు మాత్రం తన బావని ఎప్పుడు చూస్తానో అన్న ఆత్రుతతో వెదుకుతూ ముందుకు సాగుతున్నాయి.

రెండో గదిలో... ఓమూలగా... పోచయ్య నిస్తేజంగా వడుకొని ఉన్నాడు. చాల బక్కచిక్కిపోయాడు. కాళ్లూచేతులు సన్నబడిపోయాయి. గొంతుమీది చర్మం వ్రేలాడుతోంది. వేసుకున్న బనియన్ తనదికాదనిపిస్తోంది. చంకలోని పిల్లతోనే ఒక్క ఉదుటుని వెళ్లి "బావా" అంటూ మీదపడింది. అప్పుడు పోచయ్య మేల్కొన్నాడు.

తనమీద పడి ఏడుస్తోన్న భార్యని లేపే శక్తిలేక ఓదార్చే ఓపికలేక... "గీడికెందుకొచ్చినవ్! ముందులే... దూరంగా జర్గు" అన్నాడు ఎంతో కష్టంగా లోగొంతుకతో.

భర్త మాటలకు కాస్త ఆశ్చర్యపోయి పైకి లేచింది. గోడని ఆసరాగా చేసుకొని అతికష్టమ్మీద పైకి లేచికూర్చున్నాడు.

"అస్సలు గీ పత్త ఎవరు జెప్పిన్రు. ఎందుకొచ్చినవ్!"

"ఏం రాకూడదా!"

"ఔ. రావద్దు!!"

"నేనేమన్నా తప్పుజేసిన్నా చెప్పుబావా!! తప్పు జేసి ఉంటే కొట్టు... తిట్టు గంతేకాని పొమ్మనకు" అంది ఏడుస్తూ.

"నువ్వు సప్పుడుగాకుంట ఎళ్లిపో! నీ నీడ కూడా నామీద పడొద్దు" అన్నాడు కఠినంగా,

"ఏంది బావా! గట్లమాట్లాడుతవు. నిన్ను జూడనీకి వచ్చినా! పిల్లలుజూడు నాయిన నాయినాని గుండెలు పగిలేలాఏడిసినరు సూడు. మొకం ఎట్లపెట్టిన్రో" అంది పిల్లల్ని దగ్గరగా లాక్కుంటూ.

''సూసినవ్‌గదా! పిల్లల్ని తీస్కొని నైట్‌హాల్ట్‌బస్‌కు ఊరికిపో!"

"నువు జెప్పినట్టు వెళ్లిపోతా. కాని ఓ గంటసేపు నీకాడ నిమ్మలంగ గూసుని వెళ్లిపోతా!" కాసేపు వారి మధ్య మౌనం చోటుచేసుకొంది.

"బావ...! నీ గురించి గింతదూరం వచ్చినంకదా...! మనపోరగాళ్లను జెరసేపన్న సూడబుద్ధికావటం లేదా! ఒక్క మాటన్న మాట్లాడబుద్ధి కావాటం లేదా" అంది మెల్లిగా భర్తకళ్లలోకి చూస్తూ.

పిల్లలవంక మెల్లిగా చూపు మరల్చాడు. కాస్తంత పెద్దగా అయ్యారనుకున్నాడు. దగ్గరగా తీస్కొని హత్తుకొన్నాడు. ముద్దు పెట్టుకోవాలనుకున్నాడు. తక్షణమే ఆ ఆలోచన మానుకున్నాడు. భర్త ప్రవర్తనకు విస్తుపోయింది పోచమ్మ. పోచయ్యలో ఉబికి వస్తున్న దుఃఖాన్ని దిగమింగుకున్నాడు.

"బావా..." అందిగోముగా. మళ్లీతనే "నేను ఇడ్నె ఉంటా!" అంది.

చప్పున భార్య వైపు తల తిప్పాడు. ఎర్రబడ్డ అతని కళ్లలోకి సూటిగా చూసే ధైర్యం లేక చూపులు మరల్చుకుని "ఔనుబావా! నువ్వు కొట్టినా తిట్టినా ఇడ్నె ఉంట. నన్ను పని మన్సి లెక్క జూసినా ఓర్సుకుంట. కాని ఇడ్నించి ఎళ్లిపొమ్మనకు" అంటూ చుట్టుపక్కలున్న వాకిళ్లవైపు జూసింది. తన భర్తతో ఉంటున్నామె కనబడుతుందెమోనని. అంతలోనే తన కో ఆలోచన వచ్చింది. చుట్టుతా కలియజూసింది. ఆడమనిషి గుడ్డముక్క ఒక్కటి కనబడలేదు. అంటే! బావతో ఎవరు ఉంటలేరన్నమాట! మరి చాలమంది అలా అన్నారు. తనుకూడా వారితో జతకలిసింది. అదంతా వట్టి పుకారేనన్నమాట!

"బావా...! నువ్వు ఒగసారి ఇంటికి రాగూడదూ! మీ నాయినా అమ్మ నీ మీద ఫికర్ బెట్టుకున్రు".

"సెబ్తుంటే నీక్కాదు! నేను ఎడ్కిరాను. ఎడ ఉండను గంతే?" అన్నాడు కసురుగా.

''ఏందిబావా గట్ల మాట్లాడుతున్నవు. మేము ఏడాదిలోనే పరాయోళ్ళమైపోయినామా!"

"నీకెట్ల జెబ్తె సమజైతదో నాకు తెలుస్తలేదు. నేను ఇంటికాడ్నించి వచ్చిన బావను కాదు. గిప్పుడు ఏరే బావను. అయ్యో! నీకెట్ల జెప్పాలి!"

"............"

"మిమ్మల్నందరిని ఇడ్సి పెట్టి వచ్చినందుకు దేవుడు నాకు శాపం బెట్టిండు. మీ ఉసురు తగిలే నన్ను ఏడ్పిస్తుంది. వచ్చిన కొత్తలో ఎవతో పనికాడగల్సింది. నాతో తిరిగింది. ఖుషీ జేసింది. చివరకు నేను జమ చేసుకున్న పైసల్తోని పరారైపోయింది. పోతూపోతూ ఓ రోగం అంటించి పోయింది. గది... నాకు... నాకు ఎయిడ్స్... తెల్సా!?" అంటూ కన్నీరు మున్నీరుగా ఏడ్చాడు. పోచమ్మ ఒక్కసారిగా షాక్‌తిన్నది. కాసేపటికే తేరుకుని, "బావా...! నీకిప్పుడేమైందని ఏడుస్తున్నవు" అంది లాలనగా.

ఏడ్పు ఆపి ఆశ్చర్యంగా ఆమెవైపు దీనంగా చూస్తూ "నాకు ఎయిడ్సే...!" అన్నాడు దిగులుగా.

"ఐతే ఏంది?"

"అంటే నీకు ఇకారమనిపిస్తలేదా! కోపమొస్తలేదా! మొఖాన తుప్పున ఉంచాలనిపిస్తలేదా!"

"ఉహూ. ఐనా తాళికట్టినోడ్ని జూస్తే గట్లెందుకు అన్పిస్తది జెప్పు. సచ్చేదాక కలిసి బ్రతుకుదామని అనుకున్నోళ్లు. గంట్లనే ఉందాం బావా...! నీకే కష్టంవచ్చినా చెప్పుకోవటానికి, పంచుకోవటానికి నీ మరదలు పోచమ్మ ఉందని యాదిమర్చకు. నీకు నేనున్నాను. ఎప్పటికి ఉంటాను". అంది చేతిలో చెయ్యివేస్తూ అప్యాయంగా.

పోచయ్య తన భార్య పోచమ్మ ఔన్నత్యాన్ని చూసి అప్రయత్నంగా చేతులెత్తి దండంపెట్టి ఆమె ఒళ్లో ఏడుస్తూ వాలిపోయాడు.

పోచమ్మకు పక్కనున్న ఇద్దరు పిల్లలతో పాటు ఇప్పుడు మరోబిడ్డ చేరువయ్యాడు.

ప్రతి భార్యలోనూ తల్లి కూడా ఉంటుందనేదానికి సాక్ష్యంగా పోచమ్మ తన భర్తను [illegible]

(మే 8 మాతృమూర్తి దినోత్సవం)

అంపశయ్య నవీన్

బాధాకరమైన పరిణామం

ఈ మధ్య మిమ్మల్ని చాలాసార్లు పోలీస్టేషన్లో చూశాను. పోలీసు స్టేషన్లో మీకేం పని?"

"మీకేం పనంటే యేం చెప్పాలి? పోలీసులూ పోలీస్టేషన్లు మన జీవితంలో ఒక భాగమే కదా... యేదో పని ఉంటూనే ఉంటుంది"

"మీలాంటి వాళ్ళకు పోలీస్టేషన్లో యేం పనుంటుందని నేను బోల్డు ఆశ్చర్యపడ్తున్నాను"

"ఆశ్యర్యపడండి... ఎవరొద్దన్నారు. ఆశ్చర్యపడటం కూడా మన జీవితంలో ఒక భాగవేకదా..."

"అదికాదు... మీరసలు విషయన్ని దాటవేస్తున్నారు"

"అసలు విషయమేమిటి?"

"మీలాంటి మేధావులు పోలీసుస్టేషన్కెందుకెళ్తారన్నది అసలు విషయం"

"మేధావిని కాబట్టే పోలీసుస్టేషన్ కెళ్ళవలసివస్తున్నది"

"అంటే...?"

"ఈ మధ్య మన సమాజంలో వస్తున్న ఒక మార్పు చూశారా?"

"యేమిటో అది?"

"విడాకులు పెరిగిపోతున్నాయి. పెళ్ళి చేసుకున్న నెలరోజులకే ఆ భార్యాభర్తలు విడాకులు కావాలని అడుగుతున్నారు."

"నిజమే..."

"మనం చాలా గర్వంగా చెప్పుకుంటుంటాం"

"యేమని?"

"మా భారతీయ సమాజంలో వివాహవ్యవస్థ చెక్కు చెదరకుండా ఉందనీ... మాకు పెళ్ళంటే నూరేళ్ళ పంటఅనీ... ఒకసారి పెళ్ళి చేసుకున్నారంటే ఇక ఆ దంపతులు జీవితాంతం కలిసే ఉంటారనీ... అదే పాశ్చాత్యదేశాల్లో అయితే వివాహవ్యవస్థ చిన్నాభిన్నమైపోయిందనీ... అక్కడ పెళ్ళైన కొద్దిరోజుల్లోనే భార్యాభర్తలు విడాకులిచ్చుకుంటారని, అక్కడసలు కుటుంబవ్యవస్థే లేదనీ... ఇలా చెప్పుకుంటాం కదా... అయితే విడాకులనేవి ఇవ్వాళ మనదేశంలో కూడా క్రమంగా పెరిగిపోతున్నాయి..."

"అది నిజమేననుకోండి... కానీ విడాకులకూ, మీరు పోలీసుస్టేషన్కు వెళ్ళడానికి సంబంధం యేమిటో ఎంత ఆలోచించినా బుర్రకు బోధపడటం లేదు"

"వస్తున్నా... వస్తున్నా... మీ బుర్రకు కొంచెం విశ్రాంతి కల్పించడానికే వస్తున్నా... ఈ మధ్య పోలీసులకో బాధ్యత అప్పగించారు. యేవో కారణాల వల్ల పోట్లాడుకొని విడిపోవాలనుకుంటున్న భార్యాభర్తలను పోలీసుస్టేషన్కు పిలిపించి, ఏ మానసిక డాక్టర్చేతనో, ఏ వకీలుగారి చేతనో లేకపోతే నాలాంటి ఓ సీనియర్ రచయిత చేతనో వాళ్ళకు నచ్చచెప్పించి మళ్ళీ కలిసి కాపురం చేసేలా చెయ్యడం..."

"ఓ అదా సంగతి... లోకోపకారం కోసమే మీరు పోలీసుస్టేషన్కు వెళ్తున్నారన్నమాట... అయితే మీరు విడిపోబోతున్న ఎంతమంది భార్యాభర్తల్ని మళ్ళీ కలిపారు?"

"అదంత సులభంగా జరిగే పనేంకాదు. ఏం కౌన్సిలింగ్ ద్వారా వాళ్ళ మధ్య ఏర్పడిన సమస్యలకు పరిష్కారం సూచించే ప్రయత్నం చేస్తాం"

"కౌన్సిలింగ్ అంటే?"

"కౌన్సిలింగ్ అంటే నచ్చచెప్పడం... సమస్యను విశ్లేషించి ఈ రకంగా మీరు దీన్ని పరిష్కరించుకోవచ్చు అని చెప్పడం... వాళ్ళు చేస్తున్న పొరపాట్లేమిటో వాళ్ళ కర్థమయ్యే విధంగా విడమర్చిచెప్పడం... నీది తప్పు అని మొఖం మీదే చెప్పెయ్యడం కాకుండా నెమ్మదిగా సమస్యను విశ్లేషించి వాళ్ళ తప్పేమిటో వాళ్ళచేతనే ఒప్పించడం... ఇవన్నీ కౌన్సిలింగ్లో భాగాలు..."

"భార్యాభర్తల మధ్య యేర్పడే తగాదాలకు కారణాలేమిటంటారు"

"కారణాలు ఒకటా...? రెండా? ఎన్నో కారణాలున్నాయి. ఎన్నని చెప్పమంటారు?"

"అన్ని కాకపోయినా కొన్నైనా చెప్పండి"

"అన్నింటికన్నా ముఖ్యమైన కారణమేమిటంటే స్త్రీలల్లో వచ్చిన మార్పు... ఇవ్వాల్టి స్త్రీలు ఒకప్పటి స్త్రీలలా లేరు... ఇవ్వాళ స్త్రీలు బాగా చదువుకుంటున్నారు... వాళ్ళ చైతన్య పరిధి విస్తరిస్తున్నది. స్త్రీ అన్ని రంగాల్లోనూ పురుషుడికి సమానం అనే జ్ఞానోదయం వాళ్ళల్లో కల్గింది. పూర్వపు స్త్రీలకు ఇంత చైతన్యం లేదు. పురుషుడు బయటకెళ్ళి సంపాదించుకు రావాలి. స్త్రీ ఇంట్లో ఉండి వంట చెయ్యడం, పిల్లల్ని కని పెంచడంలాంటి పనులు చెయ్యాలి. భర్త బయట్నించి రాగానే భార్య అతనికి అన్ని సేవలు చెయ్యాలి. ఇదే తరతరాలుగా భార్యా భర్తలు అనుసరిస్తున్న నీతి. కానీ ఇవ్వాళ పరిస్థితులు మారాయి. ఇవ్వాళ స్త్రీ వంటింటికే పరిమితం కావడంలేదు. ఈ మార్పుని భర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. చాలా మంది భర్తల ఆలోచనా విధానం పూర్వపు పద్ధతిలోనే ఉంటున్నది. భార్య తనతో అన్ని విషయాల్లోనూ సమానమే అనే వాస్తవాన్ని భర్త అంగీకరించలేకపోతున్నారు. తరతరాలుగా స్థిరపడ్డ ఈ పురుషహంకారం మారుపోతున్న పరిస్థితుల కనుగుణంగా మారకపోవడం ఇవ్వాళ విడాకులు పెరిగిపోవడానికొక ముఖ్యమైన కారణం. చదువుకొని, ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు ఇదివరకటి స్త్రీలల్లా భర్త ఇంటికి రాగానే అతనికో దాసిలా సేవలు చేయడంలేదు. తాము సంపాదిస్తున్నారు కాబట్టి వాళ్ళళ్ళో ఆత్మవిశ్వాసం పెరిగింది. భర్త ఎన్ని కష్టాలుపెట్టినా, ఎంత అవమానం చేసినా అతని కాళ్ళదగ్గరే పడుండాల్సిన అవసరం ఇవ్వాళ స్త్రీకి లేదు"

"అంతా పురుషుడిదే తప్పు... స్త్రీదేం తప్పు లేదు అన్నట్టుగా మాట్లాడుతున్నారు మీరు"

"మెజార్టీ ఆఫ్ కేసెస్లో భర్తదే తప్పుంటున్నది. ఎక్కడో ఒకచోట స్త్రీలల్లో ఉండే అభద్రతాభావం అనుమానం,భర్త పూర్తిగా తన పరిధిలోనే ఉండాలనుకునే పొజెసివ్నెస్ లాంటివి కూడా విడాకులకు కారణాలవుతున్నాయి. కొందరు స్త్రీలు వాళ్ళ భర్తలమీద చేసే ఫిర్యాదేమిటంటే ఆయనెప్పుడూ ఆయన ఫ్రెండ్స్తోటే తిరుగుతాడు తప్ప నన్ను పట్టించుకోడు అనీ. ఆయనకు ఎప్పుడూ వాళ్ళ అమ్మగోలే... ఆయన చెల్లెళ్ళగోలే తప్ప నా గోల పట్టదు... ఇలా చెబుతుంటారు. వాళ్ళ ధోరణి ఎలా ఉంటుందంటే తనను తప్ప తన భర్త మరెవ్వరితోనూ తల్లైనా, చెల్లెలైనా, తండ్రి అయినా తమ్ముడైనా ఎలాంటి సంబంధం పెట్టుకోవద్దని ఇలాంటి వాళ్ళకు మేం కౌన్సెలింగ్ ద్వారా వాళ్ళళ్ళోని అతి పొజెసివ్నెస్ పోగొట్టటానికి ప్రయత్నిస్తాం"

"భర్తలు చేసే ఫిర్యాదులెలా ఉంటాయి"

"కొందరు భర్తలేమంటారంటే నా భార్య మంచిదే కానీ ఆమె తల్లిదండ్రులు అస్సలు మంచివాళ్ళుకారు... మా జీవితాల్లో అనుక్షణం జోక్యం చేసుకుంటారు. మా భార్యభర్తల మధ్య గొడవలు సృష్టిస్తుంటారు... "నా భార్య తరపు వాళ్ళెవరూ మా ఇంటికి రాకపోతే మా మధ్య గొడవలే ఉండవు అంటారు. ఆశ్చర్యమేమిటంటే ప్రేమించుకొని పెళ్ళి చేసుకున్న జంటలు కూడా విడిపోవడానికి సిద్ధమౌతున్నారు. పెళ్ళి కాకముందున్న ప్రేమ పెళ్లైయిన కొద్దిరోజుల్లోనే అంతరించి పోతున్నది. మొత్తమీద మన వివాహవ్యవస్థ కూడా బీటలు వారుతున్నది. ఇది చాలా బాధాకరమైన పరిణామమే".

★

దురాశ

ఉమ్మెత్తల
లక్ష్మీనరసింహమూర్తి

కొత్తూరులో అప్పాజీకి కిరాణా దుకాణం వుంది. చిన్నదైనా అక్కడ అనేక రకాల వస్తువులు లభించేవి. సూది దగ్గర నుండి పెద్ద సామాన్ల వరకూ వుండేవి. అతని దగ్గర అప్పలాచారి గుమాస్తాగా పనిచేస్తుండేవాడు. ఆ వూర్లో చాలా వరకూ అతని అంగడికే వచ్చేవారు. అప్పలాచారి అందరికీ నోట్లో నాలుకయ్యాడు.

కొన్ని రోజులు గడిచాయి. అప్పలాచారికి ఓ ఆలోచన వచ్చింది. "నేను ఆ యజమాని దగ్గర ఎంత వూడిగం చేసినా బతుకు అంతంతే. ఎలాగూ వ్యాపారంలో అనుభవం గడించాను. నేనే స్వయంగా ఇంకాస్త పెద్ద ఎత్తున దుకాణం ప్రారంభిస్తే బాగా సంపాదించవచ్చు కదా" అనుకున్నాడు. అదేమాట యజమానితో అన్నాడు కూడా.

అది విన్న అప్పాజీ "నీవు బాగుపడతానంటే నాకు సంతోషమే. కానీ ఈ వూర్లో ఇప్పటికే ఇలాంటివి నాలుగైదు అంగళ్లు వున్నాయి కదా !" అన్నాడు.

యజమాని మెచ్చుకున్నట్టే మెచ్చుకుని, నిరాశ పరుస్తున్నాడనిపించింది అప్పలాచారికి.

అతని వాలకం చూసి "ఎందుకు తొందరపడతావు చారి. నేనంటే చాలా ఏళ్లుగా ఈ వ్యాపారం చేసి అందరికీ పరిచయమయ్యాను. ఏదో అదృష్టం కొద్దీ సాగుతోంది. మిగతా అంగళ్ల పరిస్థితి ఏ విధంగా వున్నదీ నీకు తెలుసు కదా. అన్నీ అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. కావాలంటే కాస్త జీతం పెంచుతాలే..!" అన్నాడు అప్పాజీ.

ఆ విషయం అప్పలాచారికి తెలిసినప్పటికీ ఆయన అలా అనడం చాలా అయిష్టంగా అనిపించింది.

అది గమనించిన అప్పలాచారి "నీ ఇష్టం మరి! తరువాత నాకూ అంతంతే... నీకూ అంతంతే... అయి నష్టపోయినా ఆశ్చర్యపోనక్కరలేదు" అన్నాడు.

అయినా అప్పలాచారి మనసు మార్చుకోలేదు. ఉన్న పొలం కాస్తా అమ్మి, వచ్చినదానికి సంపాదనలో మిగిల్చిన డబ్బు కలిపి ఆ వూర్లోనే ఆడంబరంగా అంగడి ప్రారంభించాడు. ఊరివాళ్లకీ అది గొప్పగా అనిపించింది. చూస్తుండగానే అప్పాజీ అంగడికెళ్లే వాళ్లు చాలా మంది, వూర్లోని మిగతా వాళ్లు అప్పలాచారి అంగడికే రాసాగారు.

దాంతో అప్పాజీ ఆదాయం తగ్గి తన దుకాణానికి తాళం వేసుకుని జీవనం కోసం పట్నం చేరాడు.

దాంతో అప్పలాచారికి గర్వం పెరిగింది. ఆదాయమూ పెరిగింది. 'నగదు వ్యాపారం' అనీ, 'అరువు లేదు' అనీ బోర్డులు వేలాడదీసినా, అప్పాజీ దుకాణంలో పరిచయమైన కొందరి కోరిక మేరకు వారికి అరువుకు సామాను ఇచ్చేవాడు. దాంతో ఇంకాస్త గిరాకీ ఎక్కువైంది. ఖాతాలు ఎక్కువయ్యాయి. ఓ రెండేళ్లు హాయిగా గడిచింది.

తరువాత సామాను అరువుకు తీసుకున్న వారు సమయానికి డబ్బు ఇవ్వడం లేదు. దాంతో మాటా మాటా పెరగడం మొదలయ్యింది. అరువు బేరం లేదని కొందరు రావడమే మానేశారు. ఆ సంవత్సరం లెక్కలు చూస్తే బాకీలు ఎక్కువగా వున్నట్టు తేలింది. అప్పులు చేయడం, అవి తీర్చలేక పోవడంతో అప్పలాచారికి దిక్కుతోచలేదు.

మూడో సంవత్సరం ఎలాగోలా సాగింది అంగడి. నాలుగేళ్లు పూర్తి కాకముందే అంగడి నడవడం అతి కష్టమైంది. దుకాణం నడపడం కోసం తను తెచ్చిన అప్పులు తీర్చడం కష్టమైంది. అప్పిచ్చినవారూ తిరగడం, తిట్టడం దాకా వచ్చింది. అప్పలాచారి పోయి అప్పులాచారిగా పేరొచ్చింది. 'ఏదో గొప్పగా సంపాదిస్తానని వచ్చి, అప్పులు సంపాదించాను' అంటూ నెత్తిన గుద్దేసుకున్నాడు.

ఓ రోజు అంగడి తలుపులకి తాళాలేసి బోర్డు ఎత్తేశాడు అప్పలాచారి. అప్పాజీ దగ్గరే వున్నా, ఆయన మాటలు విన్నా వున్నంతలో హాయిగా బతికేవాడిని కదా! అనుకున్నాడు. దురాశ కొంపముంచిందనుకుని చెంపలేసుకున్నాడు.

అప్పాజీలాగానే ఓ రోజు ఊరొదిలి బ్రతుకు దెరువుకోసం తన కుటుంబంతో పట్నం చేరుకున్నాడు అప్పలాచారి.



వి'చిత్రం'

పిడుగులూ...
ఇవాళ మీ ముందుకు ఒక వి'చిత్రం' వచ్చిందికదా. అదేంటో చెప్తారా? 'ఇందులో పెద్ద విచిత్రం ఏముందంట? ఒక చక్కటి పిల్లవాడు వున్నాడు. అంతేగదా' అంటున్నారు కొందరు చిన్నారులు. కానీ ఇందులో ఒక ప్రత్యేకత వుందర్రా! అదేంటో గమనించండి. తెలీకపోతే మా జవాబు చూడండే.

ఈ బొమ్మకు ఓ ప్రత్యేకత వుందన్నాంకదా. అదేంటంటే... మీకు మామూలుగా చూస్తే పిల్లవాడి మొహం మాత్రమే కనిపిస్తుంది. కానీ పిల్లవాడి ముక్కు, నోరు మీద మీ చెయ్యిపెట్టి ... పేజీ తిరగేసి చూస్తే.... ఒక అంకుల్ కనిపిస్తాడు. కావాలంటే మేం చెప్పినట్టు చేసి చూడండి. అంకుల్ కనిపించాడా! ఆ... అదే మరి ప్రత్యేకత అంటే... మనకు ఇంత మంచి బొమ్మను వేసి పంపిన ఆర్టిస్టు అంకుల్‌కు థ్యాంక్స్ చెప్దామా!

దారి తెలీడంలేదే!



బాలనేస్తాలు

రంగులు అద్దితే...

నేస్తాలూ...
నేనర్రా! పెంగ్విన్‌ని. ఇవాళ ప్రపంచ తల్లుల దినోత్సవం కదా. అందుకని మా అమ్మాయితో ఫొటో దిగాను. అదే మీకు పంపించాను. కాకపోతే ఒక్కటే లోటు. మాకు రంగులు లేవు. మీరు రంగులు అద్ది ఆ లోటు తీరుస్తారని అనుకుంటున్నాం. మరి సెలవా!

ఒకేలా ఏవున్నాయబ్బా!



(జవాబు: ఒకటి, మూడు)

హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో మీకు తెలుసా? మరైతే వెంటనే ఆయన పేరేంటో కార్డు మీద రాసి పంపండి. సరైన సమాధానమైతే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. ఓకేనా. ఈ పని ఇవాళే ఇప్పుడే చెయ్యాలని తెలుసుకదా.

మా చిరునామా: **వీరి వీరి గుమ్మడిపండు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాద్.

వీరి వీరి గుమ్మడిపండు...

వీరి పేరేమి?

24.4.05కు

సరైన సమాధానం రాసినవారు

యు.యు.బాబు నరేంద్రప్రసాద్, 7వతరగతి, బి.శ్రీనివాసులు, కె.మజార్‌హుస్సేన్, యు.భీమలింగ, ఎం.తిమ్మప్ప, ఆర్.రంజాన్, జి.సునందపవన్, ఎం.అనుదీప్, యు.ఎం.అనిల్‌కుమార్, ఎం.ప్రసాద్, కె.విజయ్‌కుమార్, యు.ఈరన్న, ఎం.రమేష్, బి.రవితేజయాదవ్, వి.మంజునాథ్, ఎం.బాలాజీ, యు.నాసిర్, ఎం.అమరేష్, ఎం.షబ్బీర్‌హుస్సేన్, యు.రాజశేఖర్, 9వతరగతి, శ్రీవేణు విద్యాలయం, లక్ష్మీపేట, ఎమ్మిగనూరు.

గతవారపు జవాబు

అల్లూరి సీతారామరాజు

చిన్నారి చిత్రకారులు



డి.వినోద్‌కుమార్, 9వ తరగతి, భవాని విద్యానికేతన్, నకిరేకల్, నల్లగొండ.

కోరాడ సత్తిబాబు, 10వ తరగతి, చింతవలస, విజయనగరం.



ఆర్. లావణ్య, పి.సింధు, 6వ తరగతి, ఎపిఆర్‌స్కూల్ (గరల్స్) , భీమునిపట్నం,

ఎన్ని వున్నాయి?



పిడుగులూ! పైన ఒక జోకర్ వున్నాడుకదా. అతను వేసుకున్న డ్రస్సులో ఎన్ని పెట్టెలున్నాయి? ఆ... అది ఒక్కటంటే ఒక్క నిమిషంలో చెప్పుకోవాలి. ప్రయత్నించి చూడండి.

పి.ఆర్.పి. వర్మ

సాయంత్రం ఆరుగంటలైంది.

హైదరాబాద్ నాంపల్లి సమీపంలో హస్తకళల ప్రదర్శన కళకళలాడుతోంది. ఎంతోమంది ఆ ప్రాంతానికి వచ్చి కళాకారులు తయారుచేసిన ఎంబ్రాయిడరీ పనులను ఆసక్తిగా తిలకిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆ ప్రదర్శన ఏర్పాటైంది. గుజరాత్‌లో వచ్చిన భూకంప బాధితుల్లో కళాకారులకు సహాయం చేయడానికి ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. ఇందులో కళాకారులు తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా వారిని ప్రోత్సహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం.

దారిచూపిన పాదాలు

2001 సెప్టెంబర్ 12 నుంచి 16 వరకు ఈ ప్రదర్శన జరిగింది. వందమందికి పైబడిన కళాకారులు, చేతివృత్తి పనివారు ఈ కార్యక్రమంలో తమ పనితనాన్ని ప్రదర్శించి రకరకాల చేతిపనులను చూపించారు.

కొనుగోలుదారులు వచ్చినప్పుడు వారి ఎదురుగా తయారుచేయడంలో కొంతమంది నిమగ్నమై ఉండగా మరి కొంతమంది అప్పటికే తయారుచేసిన సామగ్రిని వస్తువులను అమ్మకానికి పెట్టారు.

వారం పదిరోజులుగా వివిధ దినపత్రికలలో విస్తృత ప్రచారం కల్పించారు. భూకంప బాధితులకు ఏ మాత్రం అయినా సహాయపడాలన్న ఉద్దేశంతో చాలామంది ఆ ప్రదర్శన చూడటానికి వస్తున్నారు.



పేపర్లో ప్రదర్శన వార్త చూసినప్పటి నుంచి సుహాసినికి అక్కడికి వెళ్లాలని అనిపించింది. తనను ఎవరు ఎలా తీసుకు వెళతారో తెలియడం లేదు. అమ్మా నాన్నలను అడిగితే ఏమంటారో అని భయపడింది. ధైర్యంచేసి వాళ్లమ్మతో – "అమ్మా! కళాకారుల చేతివృత్తుల ఎగ్జిబిషన్‌కు వెళ్లాలనుంది" అంది.

రాజేశ్వరి ఏమీ జవాబు చెప్పలేదు.

"ఆటోలో వెళ్లి చూసి వద్దాం. నచ్చినవి ఏమైనా ఉంటే కొందాం!" అంది.

"సుహాసినీ నీకు చదువు విషయంలో ఈ ఆసక్తి ఉంటే ఎంతో సంతోషించేదానిని ... అయినా చూద్దాంలే...మరో నాలుగురోజుల పాటు ఎగ్జిబిషన్ ఉంటుంది" అంది.

సుహాసినికి ఒక్కసారి తన పరిస్థితి గుర్తుకువచ్చింది.

చచ్చుబడిపోయిన తన రెండు కాళ్ళవైపు చూసుకుంది. అప్రయత్నంగా గొంతులోంచి దుఃఖం తన్నుకువచ్చింది. కాని దిగమింగుకుంది. అయినా అవి ఆమె కళ్ళల్లో నీళ్లలా ఉబికి వచ్చాయి.

రాజేశ్వరి కూతురు పరిస్థితిని గమనించింది.

తాను ఎందుకలా అన్నానా తన మనసు విలవిలలాడిపోయింది. కాలేజీ మానేసిందనేగా తన ఉక్రోషం. అయినా అవిటితనంతో సూటిపోటి మాటలతో చదువుకుని ఏమి సాధిస్తుందిలే అని తన మనసును తనే ఓదార్చుకుంది.

అటువంటి సమయంలో కూతుర్ని పలకరిస్తే దుఃఖం కట్టలు తెంచుకుని బైట పడుతుందని తెలుసు. అందుకే మౌనంగా వంటగదిలోకి వెళిపోయింది. లోపల చిక్కని ఫిల్టర్ కాఫీ పెట్టి – "సుహాసినీ కాఫీ తయారవుతోంది. సాయంత్రం ఆరుగంటలకు నాంపల్లి వెళదాం..." అంది.

అంతవరకూ ముభావంగా ఉండిపోయిన సుహాసినికి ఒక్కసారి ఉత్సాహం కమ్ముకువచ్చింది. "అలాగే మమ్మీ! వస్తువులేమైనా కొనుక్కోవాలి. డబ్బులున్నాయి కదా?" అని ఓరగా చూస్తూ అడిగింది.

"అలాగేలే... నువ్వు రెడీ అయితే ఆటోను పిలుచుకుని వస్తాను..." రాజేశ్వరి అంది.

ఆ రోజు సాయంత్రం ఆరుగంటలకు ఎగ్జిబిషన్ వద్ద ఇద్దరూ ఆటో దిగారు. తల్లి సాయంతో సుహాసిని చేతికర్రలు అందుకుని కిందకు దిగింది.

ఇద్దరూ లోపలికి ప్రవేశించారు.

రకరకాల స్టాల్సు అక్కడ ఏర్పాటయ్యాయి.

ఎంతోమంది కళాకారులు తయారుచేసిన సామాగ్రిని అక్కడ ప్రదర్శించారు. ఒక్కో ప్రదర్శన వద్ద దానికి సంబంధించిన వ్యక్తులు కూర్చుని వాటి తయారీ విధానాన్ని వివరిస్తున్నారు.

చేతి రుమాళ్ళు, దిండు గలేబులు, పరుపులు, రకరకాల కర్ర సామగ్రి, కుట్టు సామగ్రి మొదలైనవన్నీ ఒక్కో స్టాల్‌లో ఉన్నాయి.

సుహాసిని వాటిని ఒకొక్కదానిని చూస్తూ ముందుకు కదిలింది.

ముందు ఆ ఎగ్జిబిషన్ అంతా కలయ తిరిగిన తర్వాత నచ్చినవి కొనుక్కోవాలన్నది ఆమె ఉద్దేశ్యం.

చూడటానికి వచ్చిన వారిని తప్పించుకుని కర్రలతో నడవడం ఆమెకు కాస్త ఇబ్బందిగా ఉంది. అయినప్పటికీ వాటిని చూస్తున్నంతసేపు ఉత్సాహం ఏమాత్రం అలసట కలిగించడంలేదు.

ఎంబ్రాయిడరీ స్టాల్‌వద్ద ఎక్కువమంది నిల్చుని ఉన్నారు.

సుహాసిని దగ్గరికి వెళ్లిచూసింది.

చిన్న స్టాలులో రంగురంగుల ఎంబ్రాయిడరీ

బట్టలు వేలాడదీసి ఉన్నాయి. ముదురురంగులో ఉన్న ఆ వస్తువులను కొనుగోలు చేయడానికి చాలామంది ఉత్సాహం చూపిస్తున్నారు. స్టాల్ ముందు నిల్చున్న యువకుడు ఒకొక్కవస్తువు ధర చెప్పి చకచక అమ్మకాలు చేస్తుండగా మరొక అమ్మాయి లోపలి నుంచి మరికొన్ని తీసుకువచ్చి స్టాల్‌లో వేలాడదీస్తోంది.

ఇవేవీ సుహాసినిని ఆకర్షించలేదు.

కాళ్ళతో ఎంబ్రాయిడరీ చేస్తున్న ఇరవై సంవత్సరాల అమ్మాయి ఆమెను ఆకట్టుకుంది. అక్కడికి వచ్చినవారు చాలామంది ఆ అమ్మాయినే చూస్తున్నారు.

రెండు చేతులు చిన్నగా ఏ పనీ చేయడానికి అవకాశం లేకుండా ఉన్నాయి. చాపమీద కూర్చుని చుడీదార్‌తో ఆ అమ్మాయి రకరకాల కుట్లు అల్లికలు చేస్తోంది. ఒక కాలితో సూదిని పట్టుకుని మరో కాలితో దారం ఎక్కించి చకచకా కుడుతోంది. ఆమె చుట్టుపక్కల రకరకాల రంగుదారాలు ఉన్నాయి.

అన్నీ సక్రమంగా ఉండి చేతులతో చేయలేని పనిని ఆమె కాళ్లతో చేయడం అక్కడికి వచ్చిన వారిని విపరీతంగా ఆకర్షించింది. రకరకాల కుట్లు అల్లికలతో రకరకాల దుస్తులు అక్కడ ఉన్నాయి. అవన్నీ ఆమె కుట్టిందంటే చూసిన వారికి ఆశ్యర్యం కలుగుతోంది.

సుహాసినికి ఎగ్జిబిషన్‌లో ఆ స్టాల్ మాత్రం విపరీతంగా ఆకర్షించింది. రాత్రి తొమ్మిది గంటల వరకూ అక్కడే నిలబడిపోయింది. నిలబడటానికి కాళ్లు సహకరించకపోవడంతో పక్కన స్థంబానికి జారగిలబడింది. రాజేశ్వరి కూతురు పరిస్థితి చూసి జాలి పడింది. తనలాంటి మరో వికలాంగురాలు ఆమెకు స్ఫూర్తి కలిగిస్తే అంతకన్నా కావల్సిందేమీలేదని కూతుర్ని డిస్టర్బ్ చేయలేదు. మిగతా స్టాల్సు అన్నీ తిరిగి వచ్చి "సుహాసినీ! ఇంటికి వెళదామా?'' అడిగింది రాజేశ్వరి.

అప్పటికే ఆ స్టాల్ అమ్మాయితో పరిచయం పెంచుకుంది. చేతులులేని ఆ అమ్మాయిపేరు ఇలా సచానీ. కాళ్ళులేని సుహాసిని ఆమెతో మాటలు కలిపింది. "రేపు మళ్లీ వస్తాను!" అంటూ తల్లితో కలిసి బైటికి వచ్చింది.

ఆ తర్వాత వరుసగా ఎగ్జిబిషన్ ముగిసేంతవరకూ ఆమె వద్దకి వెళ్లి కూర్చునేది. కాళ్లతో ఇలాసచానీ చేసే ఎంబ్రాయిడరీని జాగ్రత్తగా గమనించేది. అలా వారి పరిచయం ఒకరి గురించి ఒకరు తెలుసుకునేలా చేసింది.

* * *

ఇలాసచానీ గుజరాత్ రాష్ట్రంలో భుజ్ పరిసర ప్రాంతంలో చిన్న పల్లెటూరు. ఇంటిలో వారందరూ ఎంబ్రాయిడరీ పనిచేసి జీవనాన్ని గడుపుతుంటారు. ఆడవాళ్లతో బాటు పురుషులు కూడా ఈ పనిని చేస్తుంటారు. అందువల్ల సచానీకి ఈ కళ పట్ల ఆసక్తి పెరిగింది.

ఈమె పుట్టుకతోనే రెండుచేతులు పనిచేయడం మానేశాయి. మొదటి సంతానం ఇలా పుట్టిందేమిటా అని అందరూ బాధపడ్డారు. ప్రసవించే సమయంలో పురుడుపోసే స్త్రీకి సరైన అనుభవం లేనందువల్ల ఈ విధంగా అయిందని అందరూ చెప్పారు. ఆ తర్వాత అక్కడ వైద్యులను సంప్రదించారు. అప్పటికే ఆలస్యం అయిపోవడంతో ఏమీ చేయలేమని వైద్యులు కూడా పెదవి విరిచేశారు.

చిన్నతనం నుంచి చేతులు పనిచేయక పోవడంతో ఇలా సచానీ తన పనులన్నీ కాళ్లతోనే చేయడం మొదలుపెట్టింది. శరీరంలో ఒక అవయవం పనిచేయకపోవడంతో దానికి రెట్టింపు శక్తితో మరో అవయవం పనిచేస్తుందని ఇలాసచానీ విషయంలో రుజువు అయింది.

చేతులతో చేయగలిగిన పనులన్నీ ఆమె కాళ్ళతో చేయడం ఇంటిలోవారిని, చుట్టుపక్కలవారినీ ఎంతో ఆకట్టుకునేలా చేసేది. అందుకు అనుగుణంగానే ఆ శక్తిని అభివృద్ధి చేసుకుంది.

సచానీ ఇంటిలో వారసత్వంగా వస్తున్న కళను నేర్చుకోవాలని అనుకుంది. చేతులతో చేయవలసిన పనిని కాళ్ళతో ఎలా చేయగలవని మొదట నిరుత్సాహపరిచారు. అయితే ఆమె ఆసక్తి, పట్టుదల గమనించి ఆమె తల్లి, అమ్మమ్మ ఎంబ్రాయిడరీ చేయడం నేర్పించారు. పదేళ్ల వయసులో కాళ్లతో అల్లికలు చేయడం నేర్చుకుని రెండుమూడేళ్లలలో అందులో నైపుణ్యాన్ని సంపాదించింది.

సన్నటి సూదిని కాలితో పట్టుకుని రెండవ కాలితో దారం ఎక్కించడం చాలా నైపుణ్యంతో నేర్చుకుంది. రెండు చేతులతో చిన్న కన్నం ఉన్న సూదిలో దారం ఎక్కించడం చాలా కష్టం. అటువంటిది సచానీ క్షణాల్లో కాలితో దారం ఎక్కిస్తుంది.

ఏదో పనిలో నైపుణ్యం సంపాదించాలి. తాను బతకడానికైనా ఎవరిమీదా ఆధారపడకుండా ఉండాలన్నా ఏదో కొత్తదనం చూపించాలి. అందుకు ఆమె ఎంబ్రాయిడరీ ప్రత్యేకంగా నేర్చుకుంది. ప్రతిరోజూ అయిదారు గంటలపాటు కాళ్ళతో కుట్టడం ప్రాక్టీసు చేసింది. దాంతో అల్లికల్లో స్పీడు అలవడింది. కేవలం సాధారణ ఎంబ్రాయిడరీ పనులే కాకుండా కచ్, లక్నో, కాశ్మీర్, కథియవార్ ప్రాంతాలో ఆయా సాంప్రదాయాలకు అనుగుణంగా చేసే అల్లికలు, కుట్లు నేర్చుకుంది. బట్టలపైన చుట్టూబోర్డరు వేయడంతో బాటు రకరకాల డిజైనులు, ఎంబ్రాయిడరీ చేయడంలో ప్రావీణ్యం సంపాదించింది.

మొదట్లో హాబీగా స్నేహితుల కోసం బంధువుల కోసం ఈ పని చేసేది. రకరకాల కుట్లు అల్లికలు చేసినప్పటికే ప్రదర్శనలకు అమ్మకాలకు పెట్టేదికాదు. 2000 సంవత్సరం డిసెంబర్‌లో అహ్మదాబాద్‌లో ఒక ప్రదర్శన జరిగితే ఇలానీ తాను కాళ్ళతో కుట్టిన డిజైన్లను అన్నీ తీసుకుని అక్కడ ప్రదర్శించింది. అక్కడ అందరూ ఈ కళానైపుణ్యాన్ని మెచ్చుకున్నారు. ఉద్యోగభారతి అనే సంస్థ ఇలాసచానీ, ప్రోత్సహించి వివిధ పోటీలకు పంపి రెండవ ప్రైజు వచ్చేలా కృషి చేశారు. దీంతో ఈమెకు ఒకలాంటి ప్రోత్సాహం లభించినట్లయింది. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన మరో ప్రదర్శనలో కూడా పురస్కారం లభించింది.

ఎక్కడికి వెళ్లాలన్న ఇద్దరు సహాయకులు అవసరం అవుతారు. దుస్తులు ధరించడం వంటి పనులకు ఒక స్త్రీ, సామాన్లు -దుకాణం చూడటానికి ఒక పురుషుడు అవసరం. అందుకు అనుగుణంగానే ఆమె సిబ్బందిని కూడా సమకూర్చుకుంది.

ఎగ్జిబిషన్‌లలో ఎక్కువగా అమ్మకాలు చేస్తుంది. ఎవరైనా ఆర్డరు ఇస్తే ఆ ప్రకారం కుడుతుంది. చీరలమీద జర్దోసి వర్కుకోసం చాలామంది ఇలాసచానీ వద్దకు వస్తుంటారు. ఫర్నీషింగ్ క్లాతులపైన డ్రెసెస్‌కి, వాల్ హ్యాంగింగ్స్‌కి ఇతరత్రా ఉపయోగించుకోవడానికి వీలుగా చిన్న చిన్న బట్టలమీద డిజైన్లు కుట్టి ఉంచుకుంటుంది.

ఇలాసచానీ జీవితం సుహాసినిని కదిలించింది. ఎగ్జిబిషన్ అయిపోయిన తర్వాత ఆమె తన సామాన్లు బట్టలు సర్దుకుని వెళిపోయేంత వరకూ ఆమెతోనే గడిపింది. రైల్వేస్టేషన్‌కు వెళ్లి వీడ్కోలు కూడా పలికింది.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత సుహాసిని వారం పదిరోజులు పాటు ముభావంగా ఉండిపోయింది. తల్లిదండ్రులు ఏమి అడిగినా సమాధానం చెప్పేదికాదు. శూన్యంలోకి చూస్తు ఉండిపోయేది.

తర్వాత తన గదిలో పుస్తకాల బీరువా వద్దకి వెళ్లి అన్ని తిరగేసేది. అదే పనిగా పేపరంతా కింద నుంచి పై వరకూ చదువుకుంటూ వెళ్ళేది. చేతులు లేని అమ్మాయి కాళ్ళతో జీవితాన్ని గెలిచిన ఉదంతం ఆమె మదిలో పదేపదే మెదిలేది. ఇంటరు పరీక్ష తప్పిన తర్వాత మరి చదవలేనని, అందరూ హేళన చేస్తారని ఇంటిలో ఉండిపోవడం ఎంతో బాధ కలిగించింది. తాను ఎందుకంత నిరాశ చెందానో అని ఆమె పదే పదే ఆలోచించేది.

కుమార్తె సుహాసిని ఎందుకంత ముభావంగా ఉండిపోయిందో చాలాకాలం తర్వాత కాని వారి తల్లిదండ్రులు గుర్తించలేదు.

* * *

2005 మార్చి 10

సుహాసిని అంచెలంచెలుగా ఎదిగింది. హేళన చేస్తున్నారని వదిలిపెట్టిన చదువును కొనసాగించింది. ఎవరేమనుకున్నా సాధించాలన్న పట్టుదల ఆమెను ముందుకు నడిపించింది. తన దృష్టి చదువుమీద పెట్టింది. కేవలం కాళ్ళులేవని నిరాశ పడకూడదని మనసుని స్థిమిత పరుచుకుంది.

సుహాసిని ఇప్పుడు గ్రాడ్యుయేట్.

మీ కోసమే... పూలెట్టుకోవాలా

పి. జ్యోతి

అప్పుడే సంధ్య చీకట్లు తమ డ్యూటీలోకి వస్తున్నాయి.

అయ్యవారి స్కూటర్‌కి ఏదన్నా రిపేరొచ్చుంటుంది కాబోలు చేతిలో బ్రీఫ్‌కేసు టింగ్‌మని ఊపుకుంటా రోజుకన్నా పెందరాలే ఇంటికొస్తున్నారు.

రాత్రికి క్యాంప్ కెళ్ళాలి కాబోలు అందుకే ఈ ఎర్లీ ఎరైవల్.

లేకుంటే ఇంత త్వరగా ఇంటికెందుకు వస్తారు. ఏ ఫ్రెండ్స్ దగ్గరో బాతాఖానీ వేసిగానీ రారు.

పూవులబ్బి మల్లెపూలు అమ్మకానికి వస్తేనూ కొందామని బయటికి వెళ్ళా. పూలు కొంటున్నానని చూసి కాబోలు... "రాధా! ఈ రోజు రాత్రికి నేనుండట్లా..." అని అన్నారు.

"అవునా? పొద్దున్న ఆఫీస్ కెళ్తూ చెప్పలేదేం?"

"అనుకోకుండా వెళ్లాల్సివచ్చింది. అందుకే అనవసరంగా పూలుకొంటారేమోనని ముందే చెబుతున్నా"

అలా అంటే నాకెంత ఒళ్ళుమండిందో... మండదా మరి.

అందుకని వెంటనే "ఏవిటీ! మీరు మాట్టాడేది, మీరుంటేనే పూవులెట్టుకోవాలా? లేదంటే పెట్టుకోకూడదా, మీరులేకుండా పావలా మల్లెపూలు కొనుక్కుని పెట్టుకునే స్వతంత్రం కూడా నాకులేదా, అసలేం మాట్టాడుతున్నారు. నేం పుట్టినప్పటినుండీ మీ కోసమే పూవులెట్టుకుంటున్నానా! సరే ఇంతమాటన్నారు కాబట్టి... మీకు కొన్ని విషయాలు వివరంగా చెప్పాల్సిందే" అంటూ లొనికెళ్ళి నా ఫోటో ఆల్బమ్ తెచ్చి ఆయనముందు తెరిచా...

"నేనంతా చెప్పేవరకు మీరొక్కమాట మాట్టాడానికి వీల్లేదు" అని ముందస్తు కండీషను కచ్చితంగా చెప్పేసా.

"ఇదిగో ఈ మొదటి ఫొటో చూడండి. నా మూడో సంవత్సరంలో మా అమ్మమ్మ ముద్దమందారాలతో ముచ్చటగా పూలజెడవేసి నన్ను ముద్దెట్టుకుంటూ దిగిన ఫొటో. నేనూ, నా పూలజెడ ఎలా ఉన్నాయో చూసారా? మరప్పుడు మీరు నాపక్క నుంటేనే పూలెట్టుకున్నానా?!

మీరు అసలులోకంలో లేరనడంలా... నాకన్నా 'ఐదేండ్ల ఐదునెలల ఐదురోజులు" పెద్దాయె మీరు. కాబట్టి అప్పటికి ఎక్కడో ఉండే ఉంటారు. ఏ చెట్టుకిందో గోళీలాట ఆడుకుంటూనో, కుర్రాళ్ళతో కర్రాబిళ్ళాట ఆడుకుంటానో, ఆడపిల్లలతో తొక్కుడు బిళ్ళలు ఆడుకుంటూనో ఆకతాయి అవతారాన ఉండేవుంటారులేండి!

ఇహ ఈ రెండో ఫొటో చూడండి. నా ఐదోఏట మా బామ్మ కనకపు జెడగంటలు వేసి, కనకాంబరాలతో అల్లిన పూలజెడతో ఉన్న నన్ను ఎత్తుకుని ఫొటోదిగింది మా బామ్మ. అప్పుడు కూడా మీరు పక్కనుంటేనే పూలెట్టుకున్నానా?!

మీరసలు లేరనడంలా... ఏ లెక్కలమాస్టారో ఎక్కం అడిగితే అదిరాక బిక్కమొహం వేసుకుని ఉండి ఉంటారు.

ఇది చూడండి నా తొమ్మిదో ఏట మా మేనత్త.. నాకు పేరెట్టిందికూడా ఈవిడే. పాపం నాకోసం ఊరంతా తిరిగితిరిగి అరవైరకాల పూలతో అల్లిన పూలజెడ. అప్పుడు ఆవిడ ఆనందంతో నా బుగ్గలరిగేలా ముద్దులెట్టి మరీ ఫొటో తీయించిందట. అందుకే చూడండి బుగ్గలెలా ఎర్రబారాయో. అప్పుడు కూడా మీరు పక్కనుంటేనే నేను పూవులెట్టుకున్నానా?!

మీరసలు లేరనడంలా... ఎక్కడో మీ అమ్మవాళ్ళకు చెప్పకుండా, చొక్కా అడుగున ప్యాంటు దగ్గర పుస్తకాలు దోపేసి, తిక్క ముఖాలతో మ్యాట్నీషో కి చెక్కేసి ఉండి ఉంటారు.

ఇదిగో ఇది నా పదకొండో ఏట, మా అమ్మ పక్కింటి పాపాయమ్మ గారి గులాబీతోట నుండి రంగురంగుల గులాబీలతో వేసిన పూలజెడ అది చూసిన మా అమ్మ కళ్ళలో ఆనందం చూడండి ఫొటోలో...

అప్పుడు కూడా మీరు పక్కనుంటేనే పూవులెట్టుకున్నానా?!

మీరెక్కడో ఉన్నారు. లేరనడంలా... కొత్తగా కాలేజీలో చేరి, ఆడపిల్లలకి ఎలా సైటుకొట్టాలో తెలీక వెర్రి మొహం వేసుకుని ఉండి ఉంటారు.



ఆ తరువాత ఫొటో... అది చెప్పడానికి నాకే సిగ్గుగా ఉంది. ఇది నా పదమూడోఏట ఊళ్ళోని ఆడాళ్ళందరూ తలా ఓ చెయ్యివేసి మరీ వేసిన పూలజెడ చూడండి. అందరాడాళ్ళ మధ్యన కుందనపు బొమ్మలా ఎలా ఉన్నానో. అప్పుడు కూడా మీరు పక్కనుంటేనే పూవులెట్టుకున్నానా?!

అసలు మీరు లేరనడంలా... ఎక్కడో ఏ ఆడపిల్లన్నా దొరికితే లైనేద్దామూ అని, ఎంత చూసినా కూడా ఎవరూ దొరకక వెకిలిచూపులు చూస్తూ ఏ లేడీ చెప్పుకో దొరికి ఎలా తప్పించుకోవాలని ఆలోచిస్తూ ఉండిఉంటారు.

ఇది చూసారా ఇది మనపెళ్ళప్పుడు ఫొటో. అప్పుడు మాత్రం మీకోసం వేసుకున్నాననుకుంటున్నారా పూలజెడ. కాదు ఫొటోలో కనపడ్డంకోసం... వీడియోలో చూసుకోటం కోసం... ఆ తరువాత మన ఫస్ట్‌నైట్‌రోజు అందరూ మీ ఆయనకోసం అంటూ పూలజెడవేసి పంపారా... తీరా మీరేవన్నారూ... అది చూసి "అబ్బా! ఏవిటా పాములా పూలజెడ, బరువు కూడానూ! తీసిపారేయ్" అన్నారా? మీరలా అన్నారని

నిక్షేపంలాంటి నా పూలజెడుని తీసి పక్కన పెట్టానా.

ఆ రోజున కూడా మీ కోసం పూలుపెట్టుకోలా. చిన్నప్పటి నుండీ మీరు పక్కనలేకుండా అన్నిసార్లు పూలెట్టుకోగాలేంది, పెళ్ళయినంత మాత్రాన, ఓ పూట మీరు ఊరెళ్ళినంతమాత్రాన పూలు కొనిపెట్టుకుంటే తప్పా! అయినా మా ఆడాళ్ళకు పుట్టుకతోనే పూలెట్టుకునే హక్కుంది. అంతేగానీ మీ మూలంగా ఏవీ రాలేదు. మీ కోసమే మేం పెట్టుకోడంలా తెలిసిందా!

నా మాటల ప్రవాహానికి పాపం ఈయన కిందినుంచీ పై దాకా ముచ్చెమటలతో తడిసి ముద్దయిపోయారు. నోటమాట రావడంలా...

ఆపూవులబ్బి బిక్కచచ్చిపోయి విచ్చిచ పూవులం చూడసాగాడు ఏవీ అర్థంగాక.

ఇహ ఈయనస్పైపోతారోనని కాస్తన్ని నీళ్ళుతెచ్చి మొహంమీద చిలకరించా. కాస్త తేరుకుని అయోమయంగా నా వంక చూసారు.

"ఏవిటీ! ఇక్కడున్నానేంటీ! ఏం జరిగిందీ" అంటూ చిన్నపిల్లాడిలా అడిగేసరికీ, నాకు జాలేసింది.

హమ్మో! ఇప్పుడు క్యాంప్ కెళ్ళారంటే ఏ థార్‌ఎడారికో వెళ్ళిపోతారేమోనని భయం పట్టుకుంది.

ఆ పూవులబ్బి పూలబండి వదిలేసి ఎటో పారిపోయాడు, ఎంత వెదికినా కనబడ్లా.

"ఏవండీ పూవులన్నీ ఇంట్లోకి తేనా" అన్నాను.

"ఎవరికోసం" అన్నారు అమాయకంగా

"మన కోసం" అన్నాన్నేను నవ్వుతూ ...

“రేపు మనూర్లెకు మంత్రులు, యమ్మెల్లేలు వస్తంద్రు - కలకటేరు వస్తుండు। ఆఫీసర్లు వస్తంద్రు. మీరందరు గ్రామ పంచాతి ఆఫీసు తానకు రావాల్నహో...” గురివిగాడు దపుకు డమ డమ మోగిచ్చిండు. జరసేపాగి “వచ్చెటపుడు మీకేం కావాల్నో - మన వూరువాడకు ఏం కావాల్నో గవన్ని బాగ సోంచాయించుకుని దరకాస్తులు వ్రాయించుకుని రావాలె. గివన్ని మన గవర్నెంటు ‘ప్రజాపతం’ల తీర్చి పారేస్తది. మీరందరు ఆలోచించుకుని రేపు పదిగంటలకు ఆఫీసుతాన రావాలె...”

గురివిగాడు మళ్ళా దపుకు డమా డమా మోగిచ్చిండు.

“ఒరె... ఇంగదాన్ని బాదటం ఆపి జర ఇట్లరార...!” రావిచెట్టు చప్టామీద కూర్చున్న జక్కులోడు పిలిచిండు. గురివిగాడు తక్కుతూ తాకుతూ వచ్చిండు.

“మరింగ వూరంత తిర్గి చెప్పాల్నాయె... ఇప్పటిదనక సగం బజార్లు కూడ పూరా గాలేదు.” వాడు ఓ... గొణిగిండు.

“అదికాదుర... మంత్రులు, కలకటేరొచ్చి ఏం సమస్యలు తీరుస్తరట... ఏం మతలబులు చెప్తరట...?”

వీడు తలగోక్కుని, ఓ సారి దపుకు డమడమలాడిచ్చి “గవన్ని నన్నడక్కండయ్య... అవతల బోలెదు పనుంది” అని బీడీ పీక్కుంట దపుకు బాదుకుంట వెళ్ళి పోయిండు.

“అయ్య... సర్పంచు గీడ కూలి దొరక్క పనికి పట్నానికి వలసపోతనని గా మద్దెన చెప్పిండయ్య” కారోబారు బిక్కు బిక్కుమంటు చెప్పిండు.

“మరి వూరి జనాలకేం రోగం పుట్టింది. ఏరీ?” మంత్రి గర్జించిండు.

“వాండ్లకేం రోగం పుట్టలేదయ్య... అయితే గియితే ఆడకూతుళ్ళందరు మంచినీళ్ళకోసం పోయింద్రు - ఇంకా రాలే”

“నీళ్ళకోనం యాడికి పోయింద్రురా”?

“అడివికి అనుకుంటనయ్య... గా అడవిల రెండు మూడు చెరువులుంటె గాటిల్లనుండే నీరు దేవుకుని కుండలు నింపుకోవాల్నాయె! శానసేపయితది. గందులోనె ‘కుయూ’ పద్దతాయె”!

మంత్రి యమ్మెల్లేలు మొహాలు చూసుకుంద్రు

“సర్సరె! అడివెంత దూరం వుంటదిరా?” రెవిన్యూ అధికారి విసుక్కున్నడు.

“ఓ పదిమైళ్ళ దూరం వుంటదయ్య” కారోబారు వినయంగా అన్నడు.

“ఆఁ ఆఁ” మండల మహిళా యం.పి.పి.గారు హా హా కారాలు చేస్తూ వెనక్కు విరుచుకపడింది.

‘మరి మగ పురుగులేరీ?” కలెక్టరుగారు అడిగింద్రు.

“అన్నమో రామచంద్రా - మంచినీళ్లో నారాయణా!”

“హత్తెరి... మల్లేశా... గిదేంది? వీడు సరింగ చెప్పడేంది?”

“వాడు చెప్పుడేందిర? రేపు పొద్దుగాల్నె మనమే గాడికి పోతే సరిపాయె!”

* * *

పొద్దున సరిగ్గా పదిగంటలు.

పంచాయితీ ఆఫీసుకాడికి రెండు జీపుల్లో అధికార్లు, ఒక కార్లో కలక్టరు, మరో దాంట్లో యమ్మెల్యే, జిల్లా మంత్రి వచ్చి వాలారు. వాండ్లకు రక్షణగా ఒక వ్యానులో ఇనపటోపీ పోలీసులు... జమేదార్లు ... యస్సైబిలబిలమని దిగింద్రు.

ఆశ్యర్యం!

అక్కడ నరమానవుడు లేడు. ఆఫీసు సిబ్బంది మాత్రం వున్నరు. పెద్దబండ కింద వేసిన షామియానా కింద పది కుర్చీలు వేసింద్రు - చింతచెట్టు మీద కాకులు మాత్రం ‘కావు, కావు’ మని ఒకటే లొల్లి.

గ్రామ కారోబారు.

“నీ తల్లి... కాకులగోలా...” అని గదిరించిండు.

అందరూ కుర్చీలల్ల కూలబడ్డరు.

“ఏందయ్య యమ్మెల్లే... జనాలేరీ?” మంత్రి చికాగ్గా అడిగిండు.

“ఏమయ్య కారోబారు... జనాలేరి? అసలు మీ వూరి సర్పంచేడి” యమ్మెల్యే అడిగిండు.

“వాండ్లుకూడా అడివిలకే పోయింద్రయ్య. ఆకులలములు తెచ్చుకుంటరు. భూమిల దొరికే గడ్డలు తెచ్చుకుని వుడకేసుకుని తింటరు!”

‘అడివి’ అనంగనే పోలీసులు ఎలర్టయి పోయింద్రు. “సార్... ‘కూంబింగ్’కు ఆర్డరిస్తరా?”.

మంత్రి చెవిలో ఒక యస్సయి గుసగుసగా అడిగిండు. మంత్రి జేబుల నుండి దువ్వెనతీసి “ఇదుగో” అనంగనే యస్సయి బిర్ర బిగుసుకుండు.

“మరి నాకు దాహమయితందెట్ల?” మహిళా యం.పి.పి. నీరసంగా అంది.

“మినరల్ వాటర్ పుష్కలం... వూర్లె అయిదారు కంపెనీలున్నె” అని ఒక అధికారి బిరబిర తలా ఒక బాటిలు అందిచ్చిండు.

అదుగో అపుడే జరిగిందీ సంఘటన,

బిలబిలమని ఓ నాలుగు వందలమంది ఆడవాండ్లు ఖాళీ కుండలతో అక్కడకు వచ్చి ఎగబడ్డరు.

“చెరువులెండిపోయినై - హమ్మ” అంటూ వీండ్ల చేతుల్లోని సీసాలు గుంజుకుని గబగబ తాగి “హమ్మయ్య” అని కూలబడ్డరు. “మంచినీళ్ళు కావాలె” అని పదిసార్లు కేకలు పెట్టింద్రు. పోలీసులు లాఠీలు తీయబోయినంతలో ఐదువందల మంది పురుషులు చేరుకున్నరు. వాండ్ల చేతులల్ల ఆకులు అలములు, అడవి గడ్డలు...

“అన్నమో రామచంద్ర” అని అరిచింద్రు. ఎం.పీ. రామచంద్ర పార్లమెంట్ అలవాటుకొద్ది నిద్రలో జోగుతుండు. ప్రశ్నోత్తరాల సమయంల తన పేరొచ్చినట్టనిపించిందాయనకు. “అధ్యక్షా... నాకేమి ఎర్కలే... అన్నిటికీ రామచంద్రా... రామచంద్రా అని మొత్తుకుంటే... నేనేంగానూ... నా నిద్రేంగాను” అన్నడు. మళ్ళీ మొగజనం “అన్నమో.... రామచంద్ర” అనంగానే ఆడవాండ్లు ‘నీళ్ళో నారాయణా’ అని వంత పలికింద్రు.

అప్పుడు హోష్‌లో కొచ్చిండు... మన ఎం.పీగారు తానున్నది పార్లమెంట్లగాదు ప్రజాపతంలోనని. జనం మధ్యకదా... ఏం మాట్లాడితే ఏమొస్తదోనని చప్పుడు చేయకుంట ఉర్కొన్నడు.

ఆడవాళ్ళు “నీళ్ళో నారాయణ” అనంగానే ఎం.ఎల్.ఏ నారాయణ, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ డెప్యూటీ కలెక్టరు శ్రీమన్నారాయణ, ఆర్.ఐ. వెంకటనారాయణ, ఎల్డీసీ శివన్నారయణ...ఇలా నారాయణలందరూ హోల్‌సేల్‌గా ఒక్కపెట్టున తమనేనేమో అడుగుతుంద్రని ఉలిక్కిపడ్డారు.

“ముందు మంత్రిని మాట్లాడనీయంద్రి” యమ్మెల్లే బతిమాలిండు.

“మాటలొద్దు... రామచంద్రా - నారాయణా”... అట్లా అయిదారు గంటలు గడిచినై. అధికార్లకు ఆకలంటే తెలిసొచ్చింది. దాహంతో నోరుపిడచగట్టక పోయినై.

దాహమంటే ఎంటో తెలిసొచ్చింది. తాత్కాలిక “వాక్”దానాలైనా ఎడాపెడా చేయకతప్పలేదు. ముందిక్కన్నించి తప్పించుకుంటే...మళ్లీ ఎప్పటికో గదాని బతుకుజీవుడా అనుకునే సీనుకోసం చూస్తన్నరు.

- డా॥ జి. సౌమిని,
ఎం.బి.బి.ఎస్., డి.జి.ఓ., డి.ఎన్.బి.,

మాతాశిశు సంక్షేమం ప్రసూతి వైద్యం లక్ష్యం

నేటి ఆధునిక ప్రసూతి వైద్య విభాగం గర్భస్థ సమయంలోనే అనేక జీవన్మరణ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. మహిళ గర్భం ధరించినప్పటి నుంచి పెరుగుతున్న పిండాన్ని నవమాసాలు మోసి ప్రసవించేంత వరకు ప్రసూతి వైద్య విభాగం అందిస్తున్న సేవలు అద్వితీయమైనవని చెప్పక తప్పదు.

గర్భస్థ శిశువులో లోపాలను తల్లి గర్భంలోనే గుర్తించి, చికిత్స చేయడం నేడు సాధ్యమవుతుంది. అవసరాన్ని బట్టి గర్భసంచిలో పెరుగుతున్న శిశువును గర్భసంచి నుండి వెలికి తీసి, అవసరమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తిచేసి, శిశువును మళ్ళీ తల్లి గర్భసంచిలో ప్రవేశపెట్టి యథాతథ పెరుగుదలను కొనసాగింపచేసి మామూలు ప్రసవాన్ని అందించడం జరుగుతోంది. పిల్లలు పుట్టలేదని ఆతృత చెందే తల్లిదండ్రులకు టెస్ట్‌ట్యూబ్ బేబీలు, ఆధునిక సంతాన సాఫల్య కేంద్రాలు అందిస్తున్న సేవలు అందరికీ తెలిసినవే. క్లోనైజేషన్ పద్ధతుల ద్వారా ఉద్భవింపచేస్తున్న శిశువులను చూస్తుంటే మానవుని మేథస్సు సృష్టికి ప్రతిసృష్టి చేస్తుందని అనిపిస్తుంది. ప్రసూతి వైద్య విజ్ఞాన ప్రగతి అలా దినదినాభివృద్ధి చెందుతుంటే... మరోవైపు ప్రజలలో అవగాహనా రాహిత్యం వలన, సౌకర్యాల కొరత వలన మనదేశంలో మాతా శిశు మరణాలు నిరోధించలేకపోతున్నాము.



ప్రసూతి వైద్యం అంటే...

మానవుని జనన కార్యక్రమానికి సంబంధించిన వైద్యాన్ని స్థూలంగా ప్రసూతి వైద్యంగా పేర్కొనవచ్చును. స్త్రీ యుక్త వయస్కురాలైన దగ్గరి నుంచి గర్భం ధరించడం, గర్భస్థ కాలంలో తల్లి, శిశువుల ఆరోగ్యం, ప్రసవం, ప్రసవానంతరం బాలింత సమయంలో స్త్రీ ఆరోగ్య సంక్షేమం గురించి వివరించే విభాగమే ప్రసూతి వైద్య విభాగం అనవచ్చును.

ఆబ్‌స్టెట్రిక్స్ అనగా లాటిన్ భాషలో మిడ్‌వైఫ్ (కాన్పుచేసే మంత్రసాని) అని అర్థం. క్రీస్తు పూర్వం 460లోనే హిప్పోక్రేట్స్ ఈ విభాగం గురించి ప్రస్తావించడం జరిగింది. మన దేశంలో 3000 సంవత్సరాల క్రితమే ఋగ్వేద, అథర్వణ వేదాలలో గర్భశ్రవణ యోపనిషత్తు, గ్రాహ్య సూత్రాలలో ప్రస్తావించబడినట్లు చరిత్ర పుటలు తిరగేస్తే తెలుస్తుంది. శుశ్రూత సంహిత, చరక సంహితలలో కూడా ప్రసూతి వైద్యం గురించి వివరించబడింది. ఆనాటి నుంచే ప్రసూతి వైద్య విభాగం దినదినాభివృద్ధి చెందుతూ వచ్చింది.

నేడు ప్రసూతి వైద్యం ప్రాముఖ్యత

ఆధునిక వైద్య రంగంలో ప్రసూతి వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ విభాగం లక్ష్యం అంతా మాతాశిశు సంక్షేమం పైనే కేంద్రీకృతమై ఉంది. గర్భం ధరించిన ప్రతి స్త్రీ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చేలా కృషి చేయడంతో పాటు మాతాశిశు మరణాలను తగ్గించడంలో ఎంతగానో దోహదపడుతుంది. గర్భస్థ సమయంలో తల్లి శారీరక రుగ్మతలేకాక మానసిక ఆరోగ్యాన్ని కూడా పరిరక్షిస్తుంది. తల్లి గర్భంలో శిశువు పెరుగుతున్నప్పుడే బిడ్డ పెరుగుదలను, ఏర్పడుతున్న అంగవైకల్యాలను, వంశపారంపర్యంగా సంక్రమిస్తున్న వ్యాధులను గుర్తించి అవకాశాలను బట్టి తల్లి గర్భంలోనే చికిత్స చేయడం లేదా గర్భస్రావం చేయడంలో ప్రసూతి వైద్యం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అదే విధంగా తల్లికి సంబంధించినంత వరకు ప్రసవ సమయానికి ముందే అంటే గర్భం ధరించినప్పటి నుంచే ఆరోగ్య పరిరక్షణ, ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స చేయడం, ప్రసవ సమయంలో తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణ, నొప్పులు రాకుండా కాన్పు చేయడం మొదలైన అంశాలలో ప్రసూతి వైద్యం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందనే చెప్పాలి. అభివృద్ధి చెందిన దేశాలలో సుఖప్రదమైన ప్రసవానికి ఆబ్‌స్టెట్రిక్స్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లను నెలకొల్పడం జరుగుతుంది. ప్రసూతి సమయంలో ఎదురయ్యే అనేక ఆరోగ్య సమస్యలకు ఆధునిక వైద్య విజ్ఞానం సంపూర్ణ చికిత్సా పద్ధతులను అందిస్తున్నా, ప్రజల్లో వైద్య విజ్ఞానం పట్ల సరైన అవగాహన కొరవడడం వలన మాతాశిశు మరణాలు భారత్ వంటి దేశాలలో తప్పడం లేదు. ఈ పథంలో ప్రజా చైతన్యం తీసుకురావడం ద్వారా ఈ అకాల మరణాలను నిరోధించగలమనడంలో సందేహం లేదు.

అత్యాధునిక పద్ధతులు

నేడు ప్రసూతి వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న అత్యాధునిక పద్ధతులలో సంతాన సాఫల్య పద్ధతులు, ప్రసవానికి ముందే శిశువు ఆరోగ్యాన్ని గుర్తించి అవసరాన్ని బట్టి చికిత్స చేయడం, నెలలు నిండకుండానే జరిగే ప్రసవాలను నిరోధించడం, గుర్రపువాతాన్ని నిరోధించడం, నొప్పిలేని ప్రసవం మొదలైనవి పేర్కొనదగినవి. సంతాన సాఫల్య పద్ధతులలో 1. వి.ఎఫ్.ఇ.టి., జి.ఐ.ఎఫ్.టి., 2. ఐ.ఎఫ్.టి, ఐ.సి.ఎస్.ఐ. మొదలైనవి పేర్కొనదగినవి.

గర్భధారణ, శిశుజననం గురించి స్థూలంగా...

స్త్రీ నుంచి విడుదలైన అండం పురుషుని శుక్రకణంతో ఫెలోఫియన్ ట్యూబ్‌లో ఫెర్టిలైజేషన్ చెందుతుంది. ఫలదీకృత సంయుక్త బీజం (జై గోట్) అనేక విభజనలకు గురై 6-7 రోజుల తర్వాత పరిణామ దశలోనే బ్లాస్టోసిస్ట్‌గా వృద్ధి చెంది గర్భాశయంలో ఇంప్లాంట్ అవుతుంది. తొమ్మిది నెలల అనంతరం వివిధ దశలను అధిగమించి మానవాకృతిని పొంది, బయట ప్రపంచంలోకి రావడం జరుగుతుంది.

అబార్షన్‌కు కారణాలు

గర్భ దశ పూర్తి కాకుండానే 28 వారాలలోపు గర్భం విచ్ఛిత్తి కావడాన్ని అబార్షన్ అనవచ్చును. అబార్షన్ కావడానికి అనేక కారణాలు వున్నాయి. వీటిలో జన్యుపరమైన కారణాలు, ప్లాసెంటా నిర్మాణంలోని లోపాలు, కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్లు, గర్భ సంచి నిర్మాణంలోని లోపాలు, తల్లి దండ్రుల రక్త గ్రూవులలోని అసాధారణతలు మొదలైనవి పేర్కొనదగినవి.



వేవిళ్ళు-నివారణ

గర్భం ధరించిన తొలి రోజులలో సంభవిస్తున్న హార్మోనుల ప్రభావం కారణంగా కొందరిలో వాంతులు అవుతాయి. కొందరిలో ఈ వాంతులు అధికంగా వస్తాయి. దీనినే "హైపర్ ఎమిసిస్ గ్రావిడేరమ్" అంటారు. వాంతుల విషయంలో స్త్రీలకు ధైర్యం చెప్పాలి. వీలైనంత వరకు మసాలా, క్రొవ్వు పదార్థాలను భుజించకుండా వుండడం మంచిది. అయినప్పటికీ వాంతులు తగ్గకపోతే తప్పని సరిగా క్వాలిఫైడ్ వైద్యుల్ని సంప్రదించాలి. సాధారణంగా వాంతులకు వాడే మందులను గర్భవతులు వాడకూడదు. అలా వాడడం వలన ఆ మందుల ప్రభావం అభివృద్ధి చెందుతున్న శిశువుపైబడి అవయవాల పెరుగుదలలో మార్పులు సంభవించి అసాధారణ శిశువు పుట్టే అవకాశాలు వుంటాయి. కనుక తప్పని సరిగా నిపుణులైన వైద్యుని పర్యవేక్షణలోనే గర్భవతులు మందులు వాడాలి. ★

దంత సంరక్షణ క్విజ్-6

నిర్వహణ: డా॥ కె.ఎల్.వి. ప్రసాద్, హన్మకొండ

1 చీల్చే పళ్ళు (కెనైన్స్), పైదవడలోను, క్రింది దవడలోను కలిసి, మొత్తం
అ) నాలుగు ఉంటాయి ఆ) రెండే ఉంటాయి
ఇ) ఎనిమిది ఉంటాయి ఈ) ఆరు ఉంటాయి

2. దవడలలో మొదట ప్రవేశించే ముందర 'కొరుకుడు పళ్ళను సాంకేతికంగా యిలా పిలుస్తారు.
అ) ప్రీ - మోలార్స్ ఆ) మోలార్స్
ఇ) కెనైన్స్ ఈ) ఇన్సిజార్స్

3. దవడలలో కొరుకుడు పళ్ళు రెండు రకాలుగా వుంటాయి. సాంకేతిక పరంగా వీటిని ఈ విధంగా పిలుస్తారు.
అ) బిగ్ -ఇన్సిజార్స్ - స్మాల్ ఇన్సిజార్స్ ఆ) లాంగ్ ఇన్సిజార్స్-షార్ట్ ఇన్సిజార్స్
ఇ) థిక్-ఇన్సిజార్స్ - థిన్ ఇన్సిజార్స్ ఈ) సెంట్రల్ ఇన్సిజార్స్ -లేటరల్ ఇన్సిజార్స్.

4. రెండు దవుడలలోను, 'సెంట్రల్ - ఇన్సిజార్స్' సంఖ్య.
అ) ఎనిమిది ఆ) నాలుగు
ఇ) రెండు ఈ) ఆరు

5. రెండు దవడలలోను 'లేటరల్-ఇన్సిజార్స్' సంఖ్య
అ) ఆరు ఆ) రెండు
ఇ) నాలుగు ఈ) ఎనిమిది

6 పై దవడ (మాక్జిల్లా)లో కొరుకుడు పళ్ళ సంఖ్య
అ) నాలుగు ఆ) మూడు
ఇ) రెండు ఈ) అయిదు

7. క్రింది దవడ (మాండిబుల్)లో కొరుకుడు పళ్ళసంఖ్య
అ) అయిదు ఆ) రెండు
ఇ) మూడు ఈ) నాలుగు

8. పై దవడలో కొరుకుడు పళ్ళు
అ) చిన్నగా ఉంటాయి. ఆ) పొట్టిగా ఉంటాయి
ఇ) పొడవుగా ఉంటాయి ఈ) పెద్దగా ఉంటాయి

9. క్రింది దవడలో కొరుకుడు పళ్ళు
అ) పెద్దగా వుంటాయి ఆ) చిన్నగా ఉంటాయి
ఇ) పొడవుగా ఉంటాయి ఈ) పొట్టిగా ఉంటాయి

10. సమాన ఆకృతిలో ఉండే కొరుకుడు పళ్ళు, ఏ దవడలో ఉంటాయి.
అ) ఏ దవడలలోనూ వుండవు ఆ) పై దవడలో ఉంటాయి
ఇ) కింది దవడలో ఉంటాయి ఈ) రెండింటిలో వుంటాయి

జవాబులు

1) అ 2) ఈ 3) ఈ 4) ఆ 5) ఇ
6) అ 7) ఈ 8) ఈ 9) ఆ 10) ఇ

శ్రీకారం



అభివృద్ధికి దూరంగా అంధ్రప్రదేశ్ గిరిజనులు
కెచ్చెల రంగారెడ్డి
వెల: రూ.40/-
పేజీలు: 201
ప్రతులకు: ప్రజాపంథా, నవోదయ, సహచర, దిశ, మైత్రి,మణి బుక్‌స్టాల్స్‌లో లభించును

కంచి పీఠం వాస్తు పాఠం
గౌరు తిరుపతిరెడ్డి
వెల: రూ. 120/-
పేజీలు: 267
ప్రతులకు: ప్రజాహిత పబ్లిషర్స్ 1-1-18/1, గోల్కొండ క్రాస్ రోడ్స్, హైదరాబాద్.



మాగ్జిమమ్ రిస్క్, అరుణ్ సాగర్, వెల: రూ.50/- పేజీలు: 99, ప్రతులకు: యమ్.ఎస్.ప్రసన్న,32, సిద్ధార్థ్ నగర్ (నార్త్)హైదరాబాద్.

గుప్పిట దాయలేని సూర్యుడు... "చరిత్ర"

ఉదయ శంకర్

చరిత్ర, సామాజిక శాస్త్రాలు లాంటివి అక్కర్లేదన్న పాలకులు నుంచి, చరిత్రకు కాషాయం అద్దుదామన్న పాలకుల నుంచి ఇటీవలే తెరిపిన పడ్డాం. ప్రత్యేకించి ముస్లిం ప్రజానీకంపై, వారి చారిత్రకతపై కొన్ని తరాలుగా పనిగట్టుకుని సంఘపరివార సంస్థలు చేస్తూ వచ్చిన ప్రచారాలు, రాతకోతల కల్మశం అంతా ఇంతా కాదు. ఆ ప్రయత్నాలకు చరిత్రకంటిన మసితెరలను తొలగించాల్సిన పని చరిత్రకారుల మీద ఉంది. చరిత్రకారుడు కాకపోయినా నశీర్ అహ్మద్ ఆ కర్తవ్యాన్ని చేపట్టినట్లయ్యింది. వకీలుగా న్యాయవాది, పాత్రికేయుడుగా వాస్తవికవాది, స్వభావరీత్యా ప్రజాస్వామికవాది అయిన సయ్యద్ నశీర్ అహమ్మద్ గత పది సంవత్సరాలుగా వుంఖానువుంకాలుగా పుస్తకాలు వెలువరిస్తున్నారు. ఆ ఒరవడిలో విడుదలైనదే "భారత స్వాతంత్ర్య సంగ్రామం-ముస్లిం యోధులు(ప్రథమ భాగం)".

భారత స్వాతంత్ర్య సంగ్రామం- ముస్లిం యోధులు (ప్రథమ బాగం), రచయిత: సయ్యద్‌నశీర్ అహమ్మద్, పేజీలు:320, వెల: రూ. 100/-, ప్రచురణ: ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్, ప్రతులకు: మైత్రి, ప్రజాశక్తి, విశాలాంధ్ర, మణి బుక్ స్టాల్,దిశ, తెలుగు ఇస్లామిక్ బుక్ స్టాల్, బహుజన బుక్ స్టాల్ తదితర అన్ని పుస్తక విక్రయ కేంద్రాలలో.

"మానవాళికి చరిత్ర ప్రాణవాయువు... మానవ సమూహాల సమష్టి జ్ఞాపకాల దొంతరలే చరిత్ర" అంటారు ముందుమాటలో వకుళాభరణం రామకృష్ణ మాస్టారు. భారత సమాజాభివృద్ధిలో రకరకాల సమూహాల పాత్ర ఉంది. కానీ ఆ మహత్తర పాత్రను సంకుచితంగా నమోదుచేసిన చరిత్రనే చరిత్రగా 'ప్రాణవాయువు'కీ మతతత్వాన్ని 'అంటు'గట్టారు. ఆ చరిత్ర కాలుష్యాన్ని కొద్దిగానైనా శుద్ధిచేసే ప్రయత్నం నశీర్‌ది. ఎబికే అన్నట్లు, "ఛాందసానికి కళ్ళు మూతపడ తాయి. కళ్ళు మూతలు పడినకొద్దీ మానవ చరిత్రకు, దేశాల స్వాతంత్ర్య సమరాలకు, వీరోచిత సంగ్రామాలకు, వాటిని నిర్వహించిన యోధులకు వక్రభాష్యాలు పుడతాయి". అలాంటి వక్రభాష్యాలకెన్నిం టికో ఈ పుస్తకం తిరుగులేని జవాబు.

మనకు తెలిసిన మన చరిత్రలో మనకు కనబడేది, వినబడేది ముందు పీఠిన నిలబడగలిగన సామాజిక వర్గాలే. ఝాన్సీ కి రాణి లక్ష్మీబాయిని తిరుగుబాటుకు పురికొల్పిన వారు బక్షీష్ అలీ అని, వెన్నంటి నిలచినది ముందర్ అనే ముస్లిం మహిళ అని ఇలాంటి ధిక్కారస్వరంతో లిఖించిన చరిత్ర పుస్తకాల ద్వారానే నిక్కచ్చిగా తెలుస్తుంది. అలాంటి నిక్కచ్చితనంతో కూడిన చరిత్ర పుష్కలంగా నశీర్ పుస్తకాల్లో దొరుకుతుంది. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం వీరులు అనంగానే ఠక్కున గుర్తుకు వచ్చే బహదూర్ షా జఫర్‌లే కాదు చరిత్ర పుటల్లోకి ఎక్కలేకపోయిన అతి సామాన్య ముస్లిం కార్యకర్త కూడా ఈ పేజీల్లో సగర్వంగా కనబడతారు. ఈ ఒక్క పుస్తకమే కాదు, వీరు రాసిన గత ఆరు ప్రచురణలూ అందరినీ ఒప్పించే గుణంగల రచనాశైలితో చరిత్ర ప్రచురితమౌవుతోంది. మహాకవి శ్రీశ్రీ "చరిత్రంటే తారీఖులూ దస్తావేజులు కాదు'' దానిలోని సారం అంటే...నశీర్ తను ఇదిగో చరిత్ర అంటూ చెప్పేదానికి తారీఖులూ దస్తావేజులు కూడా జతపరుస్తున్నారు.

తెలంగాణా జీవితాల రికార్డు

జి. బుచ్చయ్య.

50 సంవత్సరాల క్రితం నాటి తెలంగాణా జీవితాన్ని కథల రూపంలో మన ముందుకు తెచ్చారు గూడూరి సీతారాం. కథలనిండా తెలంగాణా బోళాతనం, మంచితనం ఉట్టి పడుతుంది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అవగతం చేయిస్తారు. వీటి ద్వారా మరో ముఖ్యమై అంశం కూడా మన గమనంలోకి వస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాటి సమాజానికి, ఇప్పటికి ఆర్థిక స్థితిగతుల్లో పెద్దగా తేడాలేదనిపిస్తుంది. సహజత్వానికి దగ్గరగా కథల్లోని పాత్రలున్నాయి. తెలంగాణా మాండలికంలో కథలన్నీ పరిపూర్ణత్వాన్ని సంతరించుకున్నాయి. ఇది అమూల్యమైన సంపద వంటిది. వాడుక భాష పద సంపత్తి పుష్కలంగా ఉంది. కథల పాత్రచిత్రణ సాంతం తెలంగాణా గ్రామీణ నేపథ్యంతో కూడి ఉన్నది. ఈ కథలన్నీ 1959 ప్రాంతంలోనివి.

ఈ పుస్తకంలో గ్రామీణ జీవనంతో పాటు స్త్రీలకు సంబంధించినవి, పురుషహంకారాన్ని పట్టి చూపే కథలున్నాయి. కథలు చదువుతున్నప్పుడు పదేళ్ల క్రితం వరకు అంతో ఇంతో బతికిన తెలంగాణా పల్లె జీవితం పాఠకుల కళ్లముందు ఉంటుంది. విద్యార్థులు, ఉద్యోగాలు, బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం వంటి అంశాలపై చర్చ జరిగింది. సరళంగా, విషయం సూటిగా ఉండటం ఈ కథల ప్రత్యేకత.

ఇక కథల విషయానికి వస్తే రాజమ్మ రాజీకం, రంగడు, లచ్చి కథల్లో గ్రామీణ జీవన నేపథ్యం కన్పిస్తుంది. స్త్రీలపైన ఉండే సామాజిక అణిచివేత ఉంది. బతుకు దెరువు కోసం పట్నం వెళ్లి ఇబ్బందులు పడటం, పట్నం బాబుల చేతిలో మోసపోవడం ఇప్పుడే కాదు, ఎప్పటి నుండో ఉందనేది అర్థం అవుతుంది. ఇక్కడ పాడైన బతుకులను కాగడాలు పట్టి చూపే "లచ్చి" కానొస్తుంది.

"నారిగాని బతుకు" కథలో సహజత్వం ఎక్కువగా ఉంటుంది. మారాజు, చీకటిగొడుగులు, బస్సు కదిలింది. ఎర్రని పువ్వు, పెళ్లీ ప్రేమ, స్త్రీ స్వాతంత్ర్యం, పిచ్చోడు, అబ్బాయి-అమ్మాయి, అందని అకాశం, దెబ్బతిన్న అహంభావం వంటి మొత్తం 14 కథలున్నాయి.

"ఈ కథలు అచ్చమైన తెలుగు భాషా సంస్కృతిలోంచి నిజాయితీగా, స్వచ్ఛంగా పూసిన మొగిలిరేకులు" అని పుస్తకానికి ముందుమాట రాసిన జూగంటి జగన్నాథం అభిప్రాయపడటం సరైందే.

గూడూరి సీతారాం కథలు
డా॥పత్తిపాక మోహన్
వెల: రూ.50/-
పేజీలు: 69
ప్రతులకు: సెక్రటరీ, 'మారాసామ్', సిరిసిల్లా హిమాయత్‌నగర్, హైదరాబాద్

పొగ వైద్యం!?!

"ఒక్క దమ్ము కొట్టారంటే మీ అనారోగ్యం మటుమాయం" అంటున్నారు లక్నో సైంటిస్టులు. ఇన్నాళ్ళూ స్మోకింగ్ ఈజ్ ఇన్జ్యూరియస్ టూ హెల్త్ అని హడలిపోయిన పొగబాబులు తెగ ఆనందపడి పోయుంటారు. సిగరెట్లు పీల్చి పీల్చి సిగరెట్టు పీకంత సన్నబడిపోయి ఖళ్‌ఖళ్‌మని తెగ ఆయాసపడి పోతున్నవారు ఆ ఆరోగ్యాభివృద్ధి ధూమపానపీకల పట్ల సంతోషాతిరేకులై ఉంటారు. నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కి చెందిన సదరు సైంటిస్టులు ఆయుర్వేద వైద్యవిశేషాలున్న సిగరెట్టు పీకల్ని కనుగొన్నారుట! వాటిని కాల్చినవారు కొన్ని రకాల వ్యాధులను దూరం చేసుకోవచ్చంటున్నారు. కాప్పోతే ఆ ఆయుర్వేదిత శ్వేతకాష్టాలు ఒక్కొక్కటి ఏ పాతిక రూకలో అంటే మీ నిరాశకు మాది పూచీ కాదు.

కళ్ళజోడులోనే...!

సినిమా చూడాలంటే ఏ సినిమాహాలుకో వెళ్ళాల్సిన పనిలేకుండా అయిపోయింది. అలాగని "ఓస్ అంతేనా... మా ఇంట్లో టీవీ ఎప్పుడో వచ్చేసింది...అదేమన్నా గొప్పా" అని కొట్టిపారేయకండి. ఆ ఇంటిసినిమాపెట్టితో కూడా పనిలేకుండా చేశారు మన జపాన్ మైక్రోస్కోప్ మేకర్ కంపెనీవారు. ఎంచక్కా మన కళ్ళముందే...కళ్ళకే తగిలించుకునే కళ్ళజోడుకే ఆ ఏర్పాటు గావించారు సదరు జపాన్ కంపెనీవారు. టోక్యోలోని వారి ప్రధానకేంద్రం వద్ద ఆ అతిబుల్లి సినిమా థియేటర్‌ను ఆవిష్కరించారు. కళ్ళజోడుకి తగిలించుకునే "టెలీగ్లాస్" అనే పరికరం ద్వారా పూర్తి నిడివి సినిమా చూడొచ్చని ఈ ప్రపంచ యువతరానికి నోరు... సారీ కళ్ళూరించారు. బుద్ధిగా కూర్చున్నట్లో, ఏదో ఆలోచిస్తున్నట్లో ఫోజుపెట్టి ఎంచక్కా సినిమా చూసేసే ఛాన్సన్నమాట!

ఒంటెల రౌతు

అరబ్ ఎమిరేట్స్ వారు ఇన్నాళ్ళకు దయతలచి ఒంటెల జాకీలుగా పిల్లలకు బదులు రోబోట్ బోయ్‌లను ఉపయోగించాలని నిర్ణయించిందట! పసిపిల్లలను ఎత్తుకురావడం, వారికి తిండి తిప్పలు లేకుండా చేసి బరువుతక్కువగా అయ్యేటట్టు పీడించడం, పందెపు పరుగులో పడి నలిగి నెత్తురు ముద్దయిపోతే, ఒంటె లద్దెలను ఎత్తిపారేసినట్లు పారేయడం ఒక పైశాచిక క్రీడ. ఆ తరువాత పేపర్లకెక్కిన మేర అల్లరవ్వడం, అరబ్ షేకుల ఆనందానికి ఒకింత బ్రేకు. ఆ బ్రేకుకి బ్రేకు వేసినట్లు రోబోలు రాబోతున్నాయి. తమ పందెపు ఒంటెపై కూర్చోండబెట్టిన రోబోను ఆ ఒంటె వెనుక ఏర్పాటు చేసుకున్న రిసీవర్‌కు పందెగాడు చేతిలోని రిమోట్ కంట్రోలు ద్వారా నడిపించుకుంటారు. ఒంటెల పందేలలో బాల కార్మిక దౌర్భాగ్యానికి ఇన్నాళ్ళకు తెరపడింది.

సాహిత్య సేవలో క్షిపణి యస్.ఆర్. "పృథ్వి"

సాహిత్యరంగంలోకి కాలుమోపే వారి సంఖ్య గణనీయంగానే వుంటుంది. కాని కలం పట్టినది మొదలు, నిరంతరం సాహితీ సృజన చేస్తున్న వారి సంఖ్య అతి స్వల్పంగా వుంటుంది. వారిలో ఎస్.ఆర్. పృథ్వీ ఒకరు.

చలపాక ప్రకాష్

కవిగా, రచయితగా, సాహిత్య కార్యక్రమాల నిర్వాహకునిగా, ప్రత్యేక సంచికల సంపాదకునిగా అలుపెరుగని సాహితీ యోధుడు ఎస్.ఆర్. పృథ్వీ. డా॥అద్దేపల్లి ప్రియశిష్యుడిగా వుంటూ ఎందరో వర్ధమాన కవులను ప్రోత్సహించే దిశగా అడుగులేసిన కవి పృథ్వీ.

శ్రీమతి వీర్రాజు వెంకట్రాజు దంపతులకు రాజమండ్రిలో జన్మించిన పృథ్వీ... శ్రీశ్రీ, దాశరథిల కవితా పరిచయ స్ఫూర్తితో వచన కవిత్వం వైపు మక్కువ పెంచుకున్నారు. అనేక ప్రక్రియలలో వందలాది కవితలు రాసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. 1972 సంవత్సరం నుండి అనేక పత్రికలలో కవితలు, వ్యాసాలు, కథలు ప్రచురింపబడ్డాయి. వివిధ సంస్థలు నిర్వహించిన పలు కవితల పోటీల్లో అనేక కవితలకు బహుమతులు లభించాయి. అనేక కవి సమ్మేళనాల్లో పాల్గొని పలువురి ప్రశంసలకు పాత్రులైయ్యారు.

1992లో వంద మినీకవితలతో "పృథ్వీ తరంగాలు" సంపుటి, 1993లో "కోర్కెలే గుర్రాలైతే" పుస్తకాన్ని వెలువరించారు. ఇది వచన కవితలో కథ. మొదటిది అంత్య ప్రాసగల మినీ కవితలైతే, రెండోది అడల్టరీ నేపథ్యంగా సాగిన కథాకావ్యం. 1994లో 'అన్వేషణ'ను మినీ కవితలు, రుబాయిల పుస్తకంగా వెలువరించారు. దీనిని రాష్ట్రంలోకెల్లా ప్రఖ్యాత గ్రంథాలయంగా పేరొందిన గౌతమి గ్రంథాలయానికి అంకితమిచ్చారు. 1996లో అద్దేపల్లి రామమోహనరావు గారి జీవితవిశేషాలతో కూడిన "అద్దేపల్లి జీవనరేఖలు"ను, 2001లో దీర్ఘకవిత, రుబాయిలు కలగలిసిన "చెరగని ఆనవాళ్ళు" పుస్తకాన్ని, 2001లోనే మళ్ళీ 'గుండెగాయాలు' వచన కవితా సంపుటిని వెలువరించారు. 'చెరగని ఆనవాళ్ళు'ను వీరేశలింగం గారి దివ్యస్మృతికి అంకితమివ్వగా, 'గుండెగాయాన్ని' అద్దేపల్లి రామమోహనరావు గారికి అంకితమిచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు పృథ్వీ.

ఇవి కాకుండా వివిధ సంస్థలు ప్రచురించిన గ్రంథాలకు సంపాదకత్వ బాధ్యతలలో తన వంతు ప్రాతినిధ్యం వహించారు. వాటిలో ముఖ్యమైనవి. సాంస్కృతిక సమాఖ్య తరుపున 'చైతన్య దీపిక' ప్రత్యేక సంచిక, వర్ధమాన కవులను ప్రోత్సహించేందుకు విశ్వశాంతిని కాంక్షిస్తూ "శాంతి పవనాలు" కవితా సంకలనం, పెద్దాపురం జూనియర్ ఛాంబర్ తరుపున ప్రత్యేకసంచిక, ఆరుద్ర సప్తతి ప్రవేశోత్సవం సందర్భంగా "ఆరుద్రముద్రలు" ప్రత్యేకసంచిక, వావిలాల నవతి ప్రవేశోత్సవ సందర్భంలో ప్రత్యేక సంచిక, డా॥ అద్దేపల్లి షష్టిపూర్తి సందర్భంగా 'మోహన రాగం' ప్రత్యేక సంచికలకు సంపాదకత్వ ప్రాతినిధ్యం వహించారు.

సాహిత్యసేవకు ఆవార్డులు, రివార్డులు:

1985లో శ్రీమతి కనవర్తి లక్ష్మీనరసమ్మ మెమోరియల్ అవార్డు, 1989-90లో 'ఇండియన్ జూనియర్ ఛాంబర్ రీజినల్ అవార్డు, రాష్ట్ర అవార్డు, 'ఎక్సరే' ఉత్తమ కవితా అవార్డులు 1992లో స్పందన సాహితీ సమాఖ్య అవార్డు, కళాదర్బార్ అవార్డులు, 1995లో రాజమండ్రి సజ్జన మండలి వారి విశిష్ట పురస్కారం, ఈ విధంగా వరుసగా పృథ్వీ చేసిన సాహితీ సేవకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు, సత్కారాలు ఆయన్ని వరించాయి. ఈ సందర్భంగా విశాఖపట్నం ఆల్ఇండియా రేడియో వారు "నేటి అతిథి" శీర్షికన వీరిని ఇంటర్వ్యూ కూడా చేశారు.

వివిధ సాహిత్య సభలను నిర్వహించటంలో కూడా పృథ్వీది అందె వేసిన చెయ్యి. అనేక సాహిత్య కార్యక్రమాలకు రూపకల్పన చేసి ప్రాతినిధ్యం వహించేవారు. రాజకీయ ప్రముఖులతోపాటు, సంగీత, సాహిత్య ఉద్దండులు రాసిన అరుదైన ఉత్తరాల సేకరణ కూడా పృథ్వీ తన హాబీలలో ఒకటిగా అక్కున చేర్చుకున్నారు.

1972 సంవత్సరం నుండి ది ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ నుండి ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సమాఖ్య, జిల్లాశాఖ, రాష్ట్రశాఖ కార్యదర్శి స్థాయి వరకు వివిధ పదవులు నిర్వహించి సాహిత్యసేవ చేశారు, శ్రీరామబాల భక్త భాండాగారం - రాజమండ్రి, ఇండియన్ జూనియర్ ఛాంబర్‌కు, డైరెక్టరుగాను, కార్యదర్శిగాను, ప్లానింగ్ ఆఫీసరుగాను, ఆంధ్ర కేసరి యువజన సమితి కల్చరల్ సెక్రటరీగా, పెద్దాపురం చైతన్య ఫిల్మ్ సొసైటి, సిటిజన్‌వెల్ఫేర్ అసోసియేషన్, కళావాహిని, జన విజ్ఞానవేదిక తదితర ఎన్నో సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలకు తన సేవలను అందించారు. ఇక ముందుక్కూడా అలుపెరగని యోధుడిలా తన సేవలను అందించడానికి సిద్ధమేనంటూ ఉత్సాహంగా ముందుకు ఉరుకుతున్నారు ఎస్.ఆర్.పృథ్వీ.



★

సునామి - బినామి

చీడపట్టిన చెట్టుఆకుల నీడని సైతం బలితీస్కుంది జలభూతం...!
మానాల్ని కరుచుకున్న చివికిన బట్టలు కెరటాల బడబాగ్నికి ఆహుతైనాయి!
ఎండిన డొక్కల్లో మండే ఆకలిమంటలు ఉప్పునీటి కోతకు ఆవిరై ఉసురు తీసేసాయి!
మట్టిలో సగం కూరుకుపోయిన కుళ్ళిన శవాలు,
విరిగిన చెట్ల కొమ్మలచిక్కిన పసివాళ్ళ కళేబరాలు
నీటి రక్కసి భీభత్సానికి అవశేషాలైనాయి!
అమ్మ రొమ్ముల చప్పరింతలకు ఎదలవిసేలా రోదించిన
అనాథ శిశువుల గొంతుకలు చిట్లిపోయాయి!
ఎండుచున్న డొక్కల చప్పుడు, మాడుచున్న పేదల
ఆఖరి అరుపులు రోడ్డున పడ్డాయి!
చలువ గదుల్లో, మాయవిధుల్లో కరెన్సీకి పుట్టిన
కార్పోరేట్ ఫైళ్ళ కాగితపు వాసనలు ఆస్వాదించే
అల్పాధికారుల జ్ఞానేంద్రియాలు బ్యూరోక్రసీ వైరస్ సోకి మూసుకుపోయాయి!

ఖాకీ ముష్కరుల చేతిలో రక్తం రుచిమరిగిన కరవాలం
విశృంఖలత్వంతో విజృంభించింది!
వెర్రిచట్టం ఇచ్చిన అధికార క్రూరత్వం చేష్టలుడిగిన
హైటెక్ సమాజపు నడిముంగిళ్ళలో మరోసారి ఆటవిక చరిత్రను
ఆవిష్కరిస్తుంది!

పీనుగుల గుట్టల మధ్య నడుస్తూ మహా 'వి' నాయకులు తమ
ప్రచార హోరు గుణించుకుంటున్నారు
రెప్పల్లో సృష్టించే కృత్రిమ కన్నీళ్ళ ప్రవాహాలతో శవాల్ని
తరలించుకుపోతున్నారు.
విపత్తులోనూ విధులెరుగని నయవంచక అధికార గణాలు
మానవత్వం చిగిర్చిన సానుభూతి కాసులను సైతం ఆరగించగల
క్షుద్ర జీర్ణశక్తికి ప్రతీకలు!

సునామి తుడిచి పెట్టింది పణాల్ని, ప్రాణాల్ని
బినామిలు నాశనం చేస్తుంది మమతల్ని! మానవత్వాన్ని!

- జి. హెచ్. వి. సుబ్రహ్మణ్యశర్మ

గాయాల్ని చీల్చుకుంటూ

గాలి కెరటాలు మెత్తగా అలా చూపుల్ని అద్దీ
సముద్రంలోకి జారుకుంటున్నాయి, తడి తీరపు రాతల్లా
మనుగడ అస్థిత్వాన్ని చాటుతుంది ఈ మేలు ఒడ్డున
చేపల వేట బతుకు ఇసుకమేడలా కూలిపోతుంటుంది
ఇంతసేపూ నడిసొచ్చిన ఆశలన్నీ తుఫాను హెచ్చరికలై పేలిపోతున్నాయి
తూటాలు కాదుగానీ క్షణాల్లో ఆరగించే సునామీలూ
ప్రకృతి ప్రళయాలూ గుండెల్లో గూడుకట్టుకున్నాయి
గొంతుల్లో గుండె సందుల్లో వలల గలగలలు ధ్వనిస్తున్న వేళ
ఊహించని విపత్తులు కెరటాలై కుదుపుతుంటాయి గాయాల్ని చీల్చుకుంటూ
మరో ఉదయం కోసం పక్షులై ఎగురుతూ చేపలలై మునుగుతూ
విశ్రమించని జీవితాన నావపై తేలడమూ ఆకుపై మునగడమూ ఒకటే
ఆగాగిలేచే మేఘాల సందేశాల్ని
ఇసుక రేణువుల కిటికీలోంచి తొంగిచూస్తున్న బతుకులు
నావ చిల్లుల్ని అల్లుతుంటే ఎగిరెగిరి వస్తున్న అలలు ఓ పక్క పిలుస్తున్నట్టే వుంటుంది
చీకటిని కలగంటే అలికిన ఆకాశం తప్పా
చిక్కని వెలుగు జాలరి వలలో ఉదయించదు కాలానికి తెడ్లు కట్టి
నావ దూకినపుడే బతుకులో ఉషోదయానికి తెరతీసినట్టవుతుంది!

- గవిడి శ్రీనివాస్

ప్రకృతి పాఠం!

అదిగో... అటుచూడు...
ఇదిగో... ఇటుచూడు...
ఏడు దేశాలపెట్టు
ఎగిసిన అలలకు
ముగిసిన బతుకులెన్నో...?
ఎటుచూసినా చావుకేకలు
శవాల గుట్టలు
సామూహిక స్మశానాలు
ఉషోదయాన్ని తిలకించువేళ
మృత్యు ఒడిలోకి కబళించే కడలి.
మరణ శాసనంలో కూడా
మత వివక్ష పాటించడంలేదు ప్రకృతి
అయినా ఈ మానవాళికి మతమేల?
ప్రకృతి పాఠం నేర్పుడేల ఈ మానవుడు.
ఎన్నింటినో ఛేదించు మానవుడు
సమస్త గ్రహాలను జయించుతున్న మానవుడు
భూగ్రహాన్ని జయించలేకపోవడమేంటి?
భూకంపాన్ని అదుపు చేయలేకపోవడమేంటి!
ప్రకృతి పాఠాన్ని కవీత్వీకరించటమే కాదు
భూగోళాన్ని చూపుడు వ్రేలిపై నిలబెట్టినంత పని చేయాలి

- తుమ్మల రాములు

సునామి

ఇండోనేషియా ముస్లిమైనా,
సింహళదేశపు బౌద్ధులైనా,
వేళాంగణిలో క్రైస్తవులైనా,
పౌర్ణమికొచ్చిన హిందువులైనా,

అలపైన వల విసరు పల్లెకారైనా
పరిశోధనలు చేయు శాస్త్రజ్ఞుడైనా
పాలబుగ్గల పసివాడైనా
పదహారణాల పల్లెపడుచైనా
కడలి గర్భంలోనే కలిసేసుకుంది

ఏ గూడు చూచినా శృతి తప్పిపోయింది
ఏ గుండె చూచినా బరువెక్కిపోయింది

ఎదలోన లయలలో అలజడిరేపింది
ఎవరికి ఎవరనే నైరాశ్యమొచ్చింది

సుమత్రా దీవులలో సునామి ఎగసింది
కడలి గర్భం అంతా కల్లోలమయ్యింది
కష్టాల బ్రతుకులు తెల్లవారాయి
కలిమున్న బ్రతుకులూ తెల్లవారాయి
కళ్ళనీరింకిపోయి తెల్లబారాయి
కాలచక్రం తిరిగి తెల్లవారింది

- రాజమిత్ర

ADVOCATE

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

మిమ్మల్ని కూడా పర్మినెంట్ చెయ్యమని దావా వేయండి

మేము భద్రాచలం గ్రామపంచాయితీలో ఎన్.ఎమ్.ఆర్ వర్కర్స్‌గా 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాము. మా కార్యాలయంలో 5 సంవత్సరాల నుండి మేస్త్రీగా కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న వ్యక్తికి, మూడోకంటికి తెలీయకుండా డి.పి.ఓ పర్మినెంట్ చేసినాడు. అతనికి ఎలా పర్మినెంట్ చేసారో అలా మమ్ములను పర్మినెంట్ చేయమని అడిగినాము. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాజీవ్‌పల్లెబాటలో వినతిపత్రం ఇచ్చినాము. అయినా మాకు న్యాయం జరుగలేదు.

ఆ వ్యక్తిని పర్మినెంట్ ఎలా చేశారో. మమ్ములను ఎందుకు చేయకూడదో, తెలుసుకోవటానికి మేము కోర్టును ఆశ్రయించాలని అనుకుంటున్నాము. మేము కోర్టులో ఆ వ్యక్తిపై రిట్‌పిటీషన్ దాఖలు చేయాలంటే ఏమి చేయాలి? మాకు ఎంత ఖర్చు అవుతుందో పూర్తి వివరాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

యమ్. రామారావు

భద్రాచలం

మీరు 20 సంవత్సరాల నుండి ఎన్.ఎమ్.ఆర్ గా పని చేస్తున్న మిమ్మల్ని పర్మినెంట్ చేయకుండ 5 సం॥లు సర్వీసుగల వ్యక్తిని ఎలా పర్మినెంట్ చేశారు అని కాకుండ, మిమ్మల్ని పర్మినెంట్ చేయమని కోర్టును ఆశ్రయించండి. దాంట్లో పైన ఉదహరించిన విషయాన్ని కూడా వివరంగా తెలియచేయండి. మీరు హైకోర్టులో కాకుండా, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ నందు ఒరిజినల్ అప్లికేషన్ ఫైలు చేయాల్సి ఉంటుంది. ట్రిబ్యుల్ నందు తప్పకుండా మీకు న్యాయం జరుగుతుంది.

మీరు ఆ వ్యక్తిపై దావా వేయకూడదు. అతని పర్మినెంట్‌ను చూపిస్తూ మిమ్మల్ని పర్మినెంట్ చేయమని మాత్రమే వేయండి. రూ. 3000, 5000 వరకు ప్లీడర్‌ను బట్టి ఫీజు ఉంటుంది.

నాన్న పెన్షన్, ఉద్యోగం కావాలని దావా వేయవచ్చా!

నా వయస్సు 42 సంవత్సరాలు. మాది మధ్యతరగతి కుటుంబం. నేను పుట్టిన తరువాత మా నాన్నగారు మా అమ్మను వదిలేయడం జరిగింది. నాన్న మరో పెండ్లి చేసుకున్నారు. అమ్మ కూడా వాళ్ళ మేనబావను పెండ్లి చేసుకుంది. మా తాతగారు నన్ను చిన్నతనం నుండి పోషించారు. మా మేనబావకు ఇచ్చిపెండ్లి చేశారు. మా తాతయ్య నాకు 14 సంవత్సరాల వయస్సువున్నప్పుడు పెండ్లి చేశారు. అదే సంవత్సరం నాకు మా నాన్నతో పరిచయం చేశాడు అప్పటినుండి 24 సంవత్సరాలు ఆ కుటుంబంతో సంబంధం ఏర్పడింది. మా నాన్నగారు కొత్తగూడెం ఫవర్ ప్లాంట్‌లో ఉద్యోగం చేశాడు. నెలకు 12వేల జీతం పొందాడు. 4 సంవత్సరాలక్రితం ఆయనకు గుండెనొప్పివల్ల చనిపోయాడు. అప్పుడు మా పిన్ని తమ్ముళ్ళు నన్నుకూడా అంత్యక్రియలకు పిలిచారు. సంవత్సరీకంలో నాకు బట్టలు మాత్రమే పెట్టారు. పిన్నికి పెన్షన్, పెద్ద తమ్ముడికి అదే డిపార్టుమెంట్‌లో ఉద్యోగం ప్రభుత్వం ఇచ్చింది. ఐతే వాళ్ళు మూడు సంవత్సరాల నుండి రమ్మనడం లేదు. నేను కోర్టుకుపోతే నాకు ఉద్యోగం లేక పెన్షన్ వస్తుందా తెల్పగలరు. మా పిన్నిపేరు, మా అమ్మపేరు ఒక్కటే. అమ్మకూడా బ్రతికివుంది. నేను కోర్టులో దావా వేయవచ్చా లేదో తెల్పండి.

జి. రాధమ్మ,

వరంగల్‌జిల్లా.

మీ బంధుత్వం మీ అమ్మగారు నాన్నగారిని వదిలిపెట్టి వేరే పెండ్లి చేసుకున్నప్పుడే దూరమయ్యింది. మీకు పెండ్లి అయ్యింది. మీకు కుటుంబం ఉంది. మీ నాన్నగారి అంత్యక్రియల్లో పాల్గొని ఆయన కన్నందుకు మీరు ఎంతో కొంత ఋణం తీర్చుకున్నట్లు భావించండి. ఇప్పుడు మీ తమ్ముళ్ళు పిలవలేదని మీ నాన్నగారి పెన్షన్‌గాని, వారు చేసిన ఉద్యోగంలో గాని ఎటువంటి హక్కుమీకు లేదు. మీ అమ్మ పేరు, పిన్ని పేరు ఒకటయినంత మాత్రాన, వేరే పెండ్లిచేసుకున్న మీ అమ్మకు ఎటువంటి హక్కు ఉండదు. మీ నాన్నగారి సిరాస్థి ఏమైనా ఉండి ఉంటే దానికి సంబంధించి, ఎటువంటి విల్లు వగైరా వ్రాసి ఉండకపోతే మీరు దాంట్లో వాటా మాత్రం కోరవచ్చును. అంతకుమించి ఏ హక్కు మీకుండదు.

మీరు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయవాదులు సలహాలు ఇస్తారు. ఈ సమస్యలతో సతమతమయ్యే పాఠకులు తమ ప్రశ్నలను ప్రజాశక్తికి పంపిస్తే వీలువెంబడి న్యాయవాదుల సమాధానాలు ప్రచురిస్తాము.

చిరునామా :

న్యాయసలహాలు

ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి దినపత్రిక, స్ట్రీట్ నెం.1,
అశోక్‌నగర్, హైదరాబాద్ - 20

రుచి

మిక్స్‌డ్ ఫ్రూట్ జామ్

కావలసిన వస్తువులు:

మామిడి పండు	:ఒకటి
జామ పండు	:ఒకటి
అరటి పండు	:ఒకటి
యాపిల్ పండు	:ఒకటి
టమాటాలు	:రెండు
పంచదార	:తగినంత

తయారుచేసే విధానం: పండ్లన్నింటినీ ముందుగా శుభ్రంగా కడుక్కోవాలి. వాటిని ముక్కలు చేసి ముక్కలు మునిగే వరకూ నీళ్ళు పోసి ఉడికించాలి. ఈ ముక్కలను మిక్సీలో వేసి మెత్తగా గుజ్జుగా చేయాలి. ఈ గుజ్జు ఎంత ఉందో అంతే పంచదార కలిపి సన్నని సెగమీద ఉడికించాలి. జామ్‌లాగా అయిన తరువాత దింపాలి. ఆరిన తరువాత గాలి చొరని పొడి సీసాలో పెట్టుకోవాలి. దీనిలో అన్ని రకాల పండ్లు వేయడం వల్ల ఈ జామ్ చాలా రుచిగా ఉంటుంది.

యాపిల్ జామ్

కావలసిన వస్తువులు:

యాపిల్ పండ్లు	:	ఒక కిలో
పంచదార	:	ముప్పావు కిలో
నిమ్మకాయ	:	ఒకటి

తయారుచేసే విధానం: యాపిల్ పండ్లను చెక్కు తీయాలి. అందులోని విత్తనాలు తీసివేసి చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి. ముక్కల్లో ఒక గ్లాసు నీళ్ళుపోసి ఉడికించాలి. మెత్తగా మిక్సీలో గ్రైండ్ చేయాలి. దీనిలో పంచదార, నిమ్మరసం కలిపి పొయ్యి మీద పెట్టి సన్న సెగ మీద ఉడికించాలి. జామ్ చిక్కగా తయారయ్యాక దించి వేయాలి. ఆరిన తరువాత పొడి సీసాల్లో పెట్టుకొని నిల్వ చేసుకోవాలి.

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్
- కొత్త కోర్సుల వివరాలు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి.న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'మాథ్స్ స్కిల్స్'
- పోటీ పరీక్షల మెటీరియల్, మోడల్ పేపర్స్
- కెరీర్ గైడెన్స్
- ప్రతివారం ఓ ప్రత్యేక సమాచారం
- 'వ్యక్తిత్వవికాసం'

దీపిక

చందాదారులుగా చేరండి

సమాచారం

మీ ముంగిట నిలుస్తుంది

ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే

ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

అమూల్యమైన సమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ.150లు, పోస్టు ద్వారా రూ.160లు

అర్థసంవత్సర చందా : ఏజెంటు ద్వారా రు.80లు, పోస్టుద్వారా రూ.85లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ./డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్. ఫోన్: 276645420, 27663761

మేనేజర్: 27673787, ఫ్యాక్స్: 2763921.

Website: www.prajasakti.com, e-mail: prajasakti@hotmail.com